01 page 7_01 page 7.qxd 06-09-2026 PM 11:12 Page 1

కర్నూలు | నంద్యాల
వార్త
7 సెప్టెంబర్ 2026 సోమవారం పేజీలు 4

# శ్రీశైలంలో వైభవంగా.. స్వర్ణరథోత్సవం..!

**శ్రీశైలం ప్రాజెక్టు సెప్టెంబర్ 6, ప్రభాతవార్త :** ఆరుద్రా నక్షత్రాన్ని పురస్కరించుకుని ఈ రోజు శ్రీస్వామిఅమ్మవార్లకు స్వర్ణరథోత్సవం నిర్వహించబడింది.కాగా ఆరుద్రోత్సవంలో భాగంగా ఆదివారం వేకువజామున శ్రీస్వామివారికి మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, అన్నాభిషేకం, విశేషపూజలు నిర్వహించబడ్డాయి. అనంతరం స్వర్ణరథోత్సవం జరిపించబడింది. ఈ స్వర్ణరథోత్సవంలో ముందుగా దేశం శాంతి సౌభాగ్యాలతో విలసిల్లాలని, అతివృష్టి అనావృష్టి నివారించబడాలని, ప్రకృతి వైపరీత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి దేశం పాడిపంటలతో తులతూగాలని, జనులందరికీ ఆయు రారోగ్యాలు కలిగి వారికి అకాల మరణాలు రాకుండా ఉండాలని, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, ప్రజలందరూ సుఖ శాంతులతో ఉండాలంటూ ఆలయ అర్చకులు లోకకల్యాణాని కాంక్షిస్తూ సంకల్పాన్ని పఠించారు. తరువాత రథారూఢులైన శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషపూజలు జరిపించబడ్డాయి. అనంతరం భక్తుల శివనామస్మరణతో వేదమంత్రాల నడుమ ఉదయం గం.7.30లకు ఈ స్వర్ణరథోత్సవం ప్రారంభమైంది. గంగాధర మండపం నుంచి నందిమండపం వరకు తిరిగి అక్కడి నుండి నంది మండపం వరకు ఈ రథోత్సవాన్ని జరిపించడం జరిగింది. సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా రథోత్సవంలో పలు కళా బృందాల కోలాటం, తప్పెట చిందులు, మొదలైన జానపద కళారూపాలు కూడా ఏర్పాటు చేయబడ్డాయి. ఈ కార్యక్రమములో కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు దంపతులు, ధర్మకర్తల మండలి సభ్యులు, మండలి ప్రత్యేక ఆహ్వానితులు పలువిభాగాల అధికారులు, పర్యవేక్షకులు, తదితర సిబ్బంది పాల్గొన్నారు.



## కోయిలకొండలో.. కృష్ణస్వామి రథోత్సవం

**క్రిష్ణగిరి, సెప్టెంబర్6, ప్రభాతవార్త :** మండల పరిదిలోని కోయిలకొండ గ్రామంలో కృష్ణాష్టమి వేడుకలు శనివారం రోజు నుంచి ప్రారంభం అయి ఆదివారం రోజు రథోత్సవంతో ముగిశాయి. ఈ వేడుకల్లో మాజీ జెడ్.పి టి.సి కె.యి జయన్న, యువనాయకుడు కె.యి వేణుబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో పాటు రథాన్ని లాగారు. శ్రీకృష్ణుడు మానవుడు ధర్మం తప్పకుండా ఉత్తమ మైన మార్గం అనుసరించడానికి గీతాసారాన్ని ప్రపంచానికి అందించాడన్నారు. ఆయన చూపిన మార్గంలో మనం నడిచి జీవితాన్ని సార్ధకం చేసుకోవాలన్నారు. ఈ ఉత్సవాల సందర్భంగా గ్రామంలో సందడి వాతావరణం నెలకొన్నది. మిఠాయి అంగళ్లు, తినుబండారాలు, కోలాటాలు, గాజుల అంగళ్లతో ప్రధాన రహదారులు నిండుకొన్నాయి. ఈ పండుగ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ ఉత్సవాలను తిలకించడానికి చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు తరలి వచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అన్నదాన వితరణ కార్యక్రమంను ఉత్సవ కమీటీ సభ్యులు, గ్రామపెద్దలు నిర్వహించారు.



# మెగా డీఎస్సీలో.. మోసగాళ్ళు..!

- నకిలీ స్పోర్ట్స్ సర్టిఫికెట్లతో ఉద్యోగాలు..
- విచారిస్తారన్న భయంతో ముగ్గురు అదృశ్యం
- ఈడబ్ల్యూసీ కోటాలో అనర్హులు
- టెట్ బోగస్‌తో మొదలై.. స్పోర్ట్స్ సర్టిఫికెట్ల వరకు!




**మెగా డీఎస్సీలో నకిలీ సర్టిఫికెట్లతో ఉద్యోగాలు పొందిన మాయగాళ్లు పరారవుతున్నారు. అధికారుల విచారణతో పాటు.. ఫేక్ సర్టిఫికెట్ల పై కేసులు నమోదవుతాయని భయంతో కనిపించకుండా తిరుగుతున్నారు. ప్రస్తుతం ఉద్యోగం చేస్తున్నవారు పాఠశాలలకు గాని విద్యాశాఖకు గాని ఎలాంటి సమాచారం ఇవ్వకపోవడం గమనార్హం. ఏది ఏమైనా కర్నూలు జిల్లాలో టెట్ బోగస్ సర్టిఫికెట్ తో మొదలై.. నకిలీ స్పోర్ట్స్ సర్టిఫికెట్ల.. ఈడబ్ల్యూసీ కోటా వరకు వివాదం సాగుతోంది. కొందరు మాయగాళ్లు స్వతహాగా చేసిన తప్పులు ప్రభుత్వాన్ని ఇరుకున పెడుతున్నాయి.**

• వివరాలు 2లో

**కర్నూలు, సెప్టెంబర్ 06, ప్రభాతవార్త :** మెగా డీఎస్సీ నియామకాల్లో అక్రమాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయా? అన్న అనుమానాలు కర్నూలు జిల్లాలో వ్యక్తమవు తున్నాయి. ప్రభుత్వ ఉపాధ్యాయ ఉద్యోగం సాధించేందుకు అభ్యర్థులు కష్టపడి పరీక్షలు రాస్తూ, అర్హతలు సాధిస్తూ పోటీ పడుతుండగా.. కొందరు మాత్రం నకిలీ ధ్రువపత్రాల అడ్డదారిలో ఉద్యోగాలు పొందారన్న ఆరోపణలు తీవ్ర చర్చకు దారితీస్తున్నాయి. ఇప్పటికే టెట్‌లో అర్హత లేకుండానే ఎస్జీటీ ఉద్యోగం పొందినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రభాకర్ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. అతడి టెట్ ధ్రువపత్రం నకిలీదని జిల్లా విద్యాశాఖ అధికారులు విచారణలో నిర్ధారించినట్లు సమాచారం. ఈ ఘటనపై ప్రభుత్వం కూడా వివరణ ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇదే సమయంలో జిల్లాలో స్పోర్ట్స్ కోటాకు సంబంధించిన ధ్రువపత్రాలపై కొత్త అను మానాలు తెరపైకి వచ్చాయి.

మెగా డీఎస్సీ ద్వారా ఉద్యోగాలు పొందిన వారిలో ఐదు నుంచి ఏడుగురు వరకు బోగస్ క్రీడా ధ్రువపత్రాలను ఉపయోగించి ఉండొచ్చన్న చర్చ క్రీడా సంఘాల వర్గాల్లో జరుగుతోంది. వీరిలో ఇప్పటికే ముగ్గురు విధులకు హాజరు కాకుండా అందుబాటులో లేకుండా వెళ్లిపోయినట్లు ప్రచారం జరుగుతోంది. అయితే ఈ విషయాలను జిల్లా విద్యాశాఖ అధికారికంగా నిర్ధారించాల్సి ఉంది. ప్రభాకర్ వ్యవహారం బయటపడిన తర్వాత జిల్లా విద్యాశాఖ అధికారులు అప్రమత్తమైనట్లు తెలుస్తోంది. కౌతాళం మండల పరిధిలో మెగా డీఎస్సీ ద్వారా కొత్తగా నియమితులైన ఉపాధ్యాయుల ధ్రువపత్రాలను పరిశీలించినట్లు సమాచారం. టెట్ ధ్రువపత్రాలతో పాటు స్పోర్ట్స్ కోటా కింద సమర్పించిన ధ్రువపత్రాలపైనా దృష్టి సారించినట్లు తెలుస్తోంది. ఇదే విధంగా హాలహర్వి, ఆలూరు, ఆస్పరి, ఆదోని తదితర మండలాల్లో కొత్తగా ఉద్యోగాల్లో చేరిన ఉపాధ్యాయుల ధ్రువపత్రాలను కూడా పరిశీ లిస్తున్నట్లు సమాచారం. ఒక్కో ధ్రువపత్రాన్ని అది జారీ చేసిన సంబంధిత సంస్థల రికార్డులతో సరిపోల్చి చూడాల్సిన...

## అంగరంగ వైభవంగా శ్రీ సుగాలి నాగమ్మ దేవి.. గంగపూజ పందిరి..!

: భక్తిశ్రద్ధలతో అమ్మవారి ఊరేగింపు మహోత్సవం



**చిప్పగిరి, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:** గుమ్మనూరు గ్రామంలో శ్రీశ్రీ సుగాలి నాగమ్మ దేవి విగ్రహ ప్రతిష్ట సందర్భంగా గంగపూజ మరియు పందిరి శ్రీశ్రీ సుగాలి నాగమ్మ దేవి అమ్మవారి ఊరేగింపు మహోత్సవం మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గుమ్మనూరు నారాయణ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవరగట్టు ఆలయ మాజీ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గుమ్మనూరు నారాయణతోపాటు పెద్ద ఎత్తున గ్రామ పెద్దలు, యువకులు మహిళలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు హారతులు సమర్పించి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు.



## నేరాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదు..

: సీఐ చిరంజీవి శాంతిభద్రతలే లక్ష్యం..
: కందనాతిలో పోలీసుల విస్తృత తనిఖీలు
: లైసెన్స్ లేని 8 ద్విచక్ర వాహనాలు స్వాధీనం



**ఎమ్మిగనూరు క్రైం , సెప్టెంబర్ 6 ప్రభాతవార్త :** ఎమ్మిగనూరు మండలం కందనాతి గ్రామంలో పోలీసులు కార్డన్ అండ్ సెర్చ్ నిర్వహించారు. కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు, ఎమ్మిగనూరు సబ్‌డివిజన్ ఇన్‌చార్జ్ పత్తికొండ డీఎస్పీ వెంకట్రామయ్య పర్యవేక్షణలో ఈ తనిఖీలు చేపట్టారు.

**హత్య కేసుల ముద్దాయిల ఇళ్లలో తనిఖీలు..!**
శాంతిభద్రతల పరిరక్షణతో పాటు గ్రామంలో నేరాలను కట్టడి చేసే చర్యల్లో భాగంగా ఎమ్మిగనూరు రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎస్. చిరంజీవి, ఎమ్మిగనూరు రూరల్ ఎస్ఐ కె. శ్రీనివాసులు, నందవరం ఎస్ఐ ఎం. తిమ్మారెడ్డి ఆధ్వర్యంలో సుమారు 20 మంది పోలీసు సిబ్బంది కందనాతి గ్రామంలో కార్డన్ అండ్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా హత్య కేసుల్లో ఉన్న ముద్దాయిల ఇళ్లను తనిఖీ చేశారు.

**లైసెన్స్ లేని 8 బైకులు స్వాధీనం..!**
తనిఖీల్లో సరైన లైసెన్స్/పత్రాలు లేని 8 ద్విచక్ర వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వాహనాల వివరాలను పరిశీలించి తదుపరి చట్టపరమైన చర్యలు చేపట్టనున్నట్లు పోలీసులు తెలిపారు.

**నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు..!**
అనంతరం సీఐ ఎస్. చిరంజీవి గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఎవరూ నేరాలకు పాల్పడకుండా శాంతియుత వాతావరణాన్ని కాపాడుకోవాలని సూచించారు. నేరాలకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించకుండా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

**పోలీస్ పికెట్ తనిఖీ..!**
కందనాతి గ్రామంలోని పోలీస్ పికెట్‌ను కూడా సీఐ తనిఖీ చేశారు. విధుల్లో ఉన్న సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా నిరంతరం నిఘా కొనసాగించాలని సూచించారు. నేర నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యంగా గ్రామాల్లో ఇటువంటి తనిఖీలు కొనసాగుతాయని పోలీసులు తెలిపారు.

# ఈవీఎంలా.. బ్యాలెట్ పేపర్లా..!?

: స్థానిక ఎన్నికల్లో ఎస్ఈసీ నిర్ణయంపైనే ఉత్కంఠ
; ముందుగా మున్సిపల్ ఎన్నికలు.. ఆ తర్వాత పంచాయతీ, జడ్పీ ఎన్నికలు

**కర్నూలు, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌లో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటింగ్‌కు ఈవీఎంలను వినియోగిస్తారా? లేక బ్యాలెట్ పత్రాలతోనే ఎన్నికలు నిర్వహిస్తారా? అన్న అంశం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం ముందస్తు ఏర్పాట్లు చేస్తుండగా, ఓటింగ్ విధానంపై స్పష్టత రావాల్సి ఉంది. తొలుత మున్సిపల్ ఎన్నికలు, అనంతరం పంచాయతీ, జిల్లా పరిషత్ ఎన్నికలు నిర్వహించే అవకాశాలు కనిపిస్తున్నాయి. సార్వత్రిక ఎన్నికల్లో ఈవీఎంల వినియోగం సాధారణంగా మారిన నేపథ్యంలో స్థానిక ఎన్నికలు కూడా అదే విధానంలో జరుగుతాయని అధికార పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా పార్టీ నేతలతో జరిగిన చర్చల్లో స్థానిక ఎన్నికలు ఈవీఎంల ద్వారానే జరుగుతాయని పేర్కొన్నట్లు సమాచారం. అయితే తగిన సంఖ్యలో ఈవీఎంల లభ్యత, ఎన్నికల నిర్వహణలో ఎదురయ్యే సాంకేతిక,



పరిపాలనా అంశాలను దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రత్యామ్నాయంగా బ్యాలెట్ పత్రాల వినియోగాన్ని పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఈవీఎంలను వినియోగించాలంటే సార్వత్రిక ఎన్నికల కంటే అదనపు యంత్రాలు అవసరమయ్యే అవకాశం ఉంది. ఒకేసారి వివిధ స్థాయిల్లో ఎన్నికలు నిర్వహించాల్సి ఉండటంతో ఈవీఎంల సమీకరణ, రవాణా, భద్రత, నిల్వ వంటి అంశాలు ఎన్నికల సంఘానికి సవాలుగా మారవచ్చు. ఈ నేపథ్యంలో బ్యాలెట్ పత్రాల ద్వారా ఎన్నికలు నిర్వహించడం కార్యాచరణ పరంగా సులభమైన మార్గంగా ఎస్ఈసీ భావిస్తున్నట్లు సమాచారం. అయితే బ్యాలెట్ విధానంలోనూ అనేక సవాళ్లు ఉన్నాయి. ఓటర్లకు బ్యాలెట్ పత్రంపై ఓటు వేసే విధానంపై అవగాహన కల్పించాల్సి ఉంటుంది. పోలింగ్ అనంతరం ఓట్ల లెక్కింపు ప్రక్రియకు ఎక్కువ సమయం పట్టే అవకాశం ఉంది. అంతేకాకుండా ఈసారి మేయర్, మున్సిపల్ చైర్మన్ పదవులకు ప్రత్యక్ష ఎన్నికల విధానం అమల్లో ఉండటంతో అదనపు బ్యాలెట్ పత్రాల అవసరం ఏర్పడనుంది. ఈవీఎంల విని యోగమా.. బ్యాలెట్ పత్రాల వినియోగమా అన్నది తుది నిర్ణయం రాష్ట్ర ఎన్నికల సంఘానిదే. ఎన్నికల నిర్వహణకు అవసం మైన వనరులు, చట్టపరమైన నిబంధనలు, అందుబాటులో ఉన్న యంత్రాలు, పోలింగ్ ప్రక్రియను పరిగణనలోకి తీసుకున్న తర్వాత ఎస్ఈసీ తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. దీంతో స్థానిక ఎన్నికల షెడ్యూల్‌తో పాటు ఓటింగ్ విధానంపై కూడా రాజకీయ పార్టీలు, అభ్యర్థుల్లో ఆసక్తి నెలకొంది.

# ఆదోనిలో.. దారుణం..!

: పారిశుద్ధ్య కార్మికురాలిపై కారం చల్లి..
: పెట్రోల్ పోసి సజీవదహనానికి యత్నం!
: వివాహేతర సంబంధం అనుమానాలతో తెల్లవారు జామున నడిరోడ్డుపై ఘాతుకం
: బాధితురాలి పరిస్థితి విషమం..
: ముగ్గురు మహిళలు సహా నలుగురిపై హత్యాయత్నం కేసు నమోదు

**వివాహేతర సంబంధం అనుమానాలు రెండు కుటుంబాల్లో తీవ్ర విషాదాన్ని మిగిల్చాయి. విధి నిర్వహణలో ఉన్న మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికురాలిపై కంట్లో కారం కొట్టి, పెట్రోల్ పోసి నిప్పంటించిన అత్యంత పాశవిక ఘటన ఆదోని పట్టణంలో కలకలం రేపింది. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం...**

2లో

**ఆదోని 06 సెప్టెంబర్ ప్రభాతవార్త ప్రతినిధి:** ఆదోని మున్సిపాలిటీ శానిటరీ విభాగంలో నర్సమ్మ కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తోంది. శనివారం తెల్లవారుజామున సుమారు 5:30 గంటల ప్రాంతంలో ఆదోని కొత్త బస్టాండ్ ప్రధాన ద్వారం ఎదుట ఆమె విధుల్లో భాగంగా రోడ్డు ఊడ్చుతోంది. అదే సమయంలో అక్కడికి చేరుకున్న రాములమ్మ, శిరీష, మరో మహిళతో పాటు ఓ వ్యక్తి ఒక్కసారిగా ఆమెపై దాడి చేశారు. క్షణాల వ్యవధిలోనే నర్సమ్మ కళ్లల్లో కారం చల్లి, వెంట తెచ్చుకున్న

# ఎల్‌నినో ప్రభావంతో.. గగ్గోలు పెడుతున్న అన్నదాత..!

- మూడు నెలలైనా .. కురవని వానలు .. అడుగంటిన వర్షాపాతం
- తీవ్ర వర్షాబావంతో ఎండిన పంటలు
- ఉల్లి,పత్తి పంటలకు అపార నష్టం
- కరువు ప్రాంతంగా ప్రకటించి ఆదుకోవాలని వినతి



**కోడుమూరు, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త :** ఎల్‌నినో ప్రభావంతో అన్నదాత గగ్గోలు పెడుతోంది. ఖరీఫ్ సీజన్ ముగుస్తున్న సమయంలో కూడా కురవని వానలకు రైతుల పరిస్థితులు దిన దిన గండంలా తయారయ్యాయి. గత మూడు నెలల పాటు కురవాల్సిన వర్షాపాతంలో ఇప్పటి వరకు కేవలం పది శాతం మేరకు కూడా వానలు కురవలేదు. దీంతో అంతటా తలెత్తిన కరువుతో రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా తయారయ్యాయి. వానలు కురవాలని వరుణ దేవుడు కరుణ కోసం పూజలు చేసినా .. ఆ వరుణ దేవుడు కరుణ చూపలేదు. దీంతో తేలిక పాటిగా కురిసిన వానలకు సాగు చేసిన పంటలన్నీ పూర్తిగా ఎండి పోయ్యాయి. దీంతో ఈ ఏడాది రైతులకు పెద్ద ఎత్తున పంట నష్టాలకు గురికావాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ఇలా చినుకు జాడ లేక పోవడంతో రైతులు పెద్ద ఎత్తున నష్ట పోయ్యారు. మరో వైపు అడుగంటిన వర్షపాతంతో ప్రజలకు తాగు నీటి ఇబ్బందులు రోజు రోజుకి తీవ్రమవుతున్నాయి. మొత్తం మీద ఎల్‌నినో ప్రభావంతో ఇటు రైతులు, అటు ప్రజలంతా తల్లెడిళ్లుతున్నారు.

**వర్షాబావంతో భారీగా నష్ట పోయిన ఉల్లి రైతులు :**
ఎన్నడూ .. లేని విధంగా ఈ ఏడాది తీవ్ర వర్షాబావ పరిస్థితులు తలెత్తాయి. సీజన్ ప్రారంభంలో కురిసిన వానలకు సాగు చేసిన పంటలకు ఆ తరువాత తలెత్తిన వర్షాబావంతో ఆ పంటలన్నీ పూర్తిగా ఎండి పోయ్యాయి. కోడు మూరు మండలంలోని ఆయా...





2లో

# నేటి నుంచి కొత్త పెన్షన్లకు.. దరఖాస్తులు

: సచివాలయాల నుంచి దరఖాస్తు చేసుకునే అవకాశం

**కర్నూలు, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త :** ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద కొత్తగా పెన్షన్లు మంజూరు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను ప్రారంభించనుంది. అర్హులైన వారి నుంచి సెప్టెంబర్ 7 నుంచి దరఖాస్తులతో పాటు ఈకేవైసీ ప్రక్రియను చేపట్టేందుకు ప్రభుత్వం మార్గదర్శకాలను విడుదల చేసింది. కొత్తగా పెన్షన్ పొందేందుకు అర్హత ఉన్న వారు తమకు సమీపంలోని స్వర్ణ గ్రామం లేదా స్వర్ణ వార్డు సచివాలయాల ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తుల స్వీకరణ అనంతరం అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన నిర్వహించి, ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం అర్హత ఉన్న వారిని గుర్తించనున్నారు. పరిశీలనలో అర్హులుగా తేలిన వారికి కొత్త పెన్షన్లను మంజూరు చేయనున్నారు. ఎన్టీఆర్ భరోసా పథకం కింద వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలతో పాటు గీత కార్మికులు, చేనేత కార్మికులు, మత్స్యకారులు తదితర అర్హత కలిగిన వర్గాల వారు దరఖాస్తు చేసుకోవచ్చని ప్రభుత్వం పేర్కొంది. దరఖాస్తుదారుల వివరాలను క్షేత్రస్థాయిలో అధికారులు పరిశీలించనున్నారు. అర్హతకు సంబంధించిన వివరాలు, కుటుంబ పరిస్థితులు, ఇతర ప్రభుత్వ పథకాల ద్వారా పొందుతున్న ప్రయోజనాలు తదితర అంశాలను నిబంధనల మేరకు పరిశీలించి తుది నిర్ణయం తీసుకోనున్నారు. అర్హత ఉన్నప్పటికీ ఇప్పటివరకు పెన్షన్ పొందని వారికి ఈ



ప్రక్రియ ద్వారా అవకాశం కల్పించనున్నారు. కొత్త పెన్షన్ల కోసం అర్హత ఉన్న వారు సెప్టెంబర్ 7 నుంచి సచివాలయాలను సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచించారు. దరఖాస్తు ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా సంబంధిత సచివాలయ సిబ్బందిని సంప్రదించాలని తెలిపారు.

## శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో పాల్గొన్న.. మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

**అవుకు, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త :** బనగానపల్లె నియోజకవర్గంలోని అవుకు గ్రామం మార్కెట్ వీధిలో త్రైత సిద్ధాంతం వారి ఆధ్వర్యంలో ప్రబోధ సేవా సమితి, ఇందూ జ్ఞానవేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రత్యేక పూజా కార్య క్రమాలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన గ్రామోత్సవ కార్యక్రమంలో బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. త్రైత సిద్ధాంతం నిర్వాహకులు నాగేంద్ర, చంద్ర, కునుకుంట్ల రామన్న, వాయునంద గౌడ్, చౌడయ్య, వలి తదితరులు పాల్గొన్నారు.



## ప్రశాంతంగా గణేష్ ఉత్సవాలు నిర్వహించాలి



:ఎస్పీ విక్రాంత్ పాటిల్‌సింగిల్ విండో క్లియరెన్స్ తో అనుమతులు

**కర్నూలు, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త :** జిల్లాలో గణేష్ ఉత్సవాలు, నిమజ్జన కార్యక్రమాలను ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా నిర్వహించుకోవాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ సూచించారు. గణేష్ ఉత్సవాల నేపథ్యంలో మండపాల ఏర్పాటు, ఊరేగింపులు, నిమజ్జన కార్యక్రమాల నిర్వహణకు నిర్వాహకులు పోలీసు శాఖ సూచించిన నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని కోరారు. వినాయక చవితి ఉత్సవాలు సెప్టెంబర్ 14 నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో మండపాల ఏర్పాటుకు అవసరమైన పోలీసు, అగ్నిమాపక, మున్సిపల్ లేదా పంచాయతీ, విద్యుత్, రెవెన్యూ తదితర శాఖల అనుమతులను ఒకే వేదిక ద్వారా పొందేందుకు రాష్ట్ర ప్రభుత్వం గణేష్ ఉత్సవ్ సింగిల్ విండో క్లియరెన్స్ విధానాన్ని అందుబాటులోకి తీసుకొచ్చిందని తెలిపారు. అనుమతుల కోసం ఎలాంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదని, ప్రక్రియ పూర్తిగా ఉచితమని స్పష్టం చేశారు. నిర్వాహకులు గణేష్ ఉత్సవ్ డాట్ నెట్ వెబ్‌సైట్‌లో న్యూ అప్లికేషన్‌ను ఎంచుకుని మొబైల్ నంబర్, ఓటీపీ నమోదు చేసిన అనంతరం దరఖాస్తుదారుడి వివరాలు, కమిటీ సభ్యుల వివరాలు, మండపం ఏర్పాటు చేసే ప్రదేశం, పోలీస్ స్టేషన్ పరిధి, విగ్రహం, మండపం ఎత్తు, ప్రతిష్ఠ తేదీ, నిమజ్జనం ప్రదేశం, సమయం, వాహనం తదితర వివరాలను నమోదు చేసి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు పరిశీలన అనంతరం అనుమతి మంజూరైతే ప్రత్యేక యూనిక్ అప్లికేషన్ ఐడీతో పాటు క్యూ ఆర్ కోడ్ జారీ అవుతుందని తెలిపారు. అనుమతి పొందిన ప్రతి మండపం వద్ద క్యూ ఆర్ కోడ్, నిరభ్యంతర పత్రం, నిబంధనల పత్రాలను స్పష్టంగా ప్రదర్శించాలని సూచించారు. గస్తీ పోలీసులు క్యూ ఆర్ కోడ్‌ను స్కాన్ చేసి అనుమతులను తనిఖీ చేస్తారని తెలిపారు. మండపాలు రోడ్లను ఆక్రమించేలా, ప్రజలు, వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలిగించేలా ఏర్పాటు చేయరాదన్నారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా తగినంత మంది వాలంటీర్లను ఏర్పాటు చేసుకోవాలని, పోలీసుల అనుమతి లేకుండా ఊరేగింపులు నిర్వహించరాదని స్పష్టం చేశారు. ప్రతి మండపం వద్ద తాత్కాలిక సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా నిర్వాహకులు చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యుత్ వైరింగ్‌ను సురక్షితంగా ఏర్పాటు చేసి షార్ట్ సర్క్యూట్లు, అగ్ని ప్రమాదాలకు అవకాశం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్పీ సూచించారు. మండపాల వద్ద ఇసుక, నీరు, అగ్నిమాపక పరికరాలను సిద్ధంగా ఉంచుకోవాలని, రాత్రి వేళల్లోనూ బాధ్యత వహించే కమిటీ సభ్యులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. మండపాలు, నిమజ్జన ఊరేగింపుల్లో అధిక శబ్దం వచ్చే సౌండ్ సిస్టమ్స్ వినియోగించరాదని, ఉదయం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు మాత్రమే శబ్ద పరికరాలను వినియోగించాలని సూచించారు. పాఠశాలలు, ఆసుపత్రులు, ప్రార్థనా మందిరాలు, పోలీస్ స్టేషన్లు, ప్రభుత్వ కార్యాలయాలు తదితర సున్నిత ప్రాంతాల వద్ద శబ్ద నియంత్రణ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలన్నారు. ఇతరుల మనోభావాలకు ఇబ్బంది కలిగించే విధంగా ఉత్సవాలను నిర్వహించరాదని స్పష్టం చేశారు. వదంతులను నమ్మొద్దు సామాజిక మాధ్యమాల్లో వచ్చే వదంతులు, నిర్ధారణ లేని వార్తలు, రెచ్చగొట్టే పోస్టులను నమ్మవద్దని, వాటిని ఇతరులకు పంపించవద్దని ఎస్పీ సూచించారు. ఏదైనా అనుమానం లేదా సమస్య తలెత్తితే స్థానిక పోలీసులను సంప్రదించి వాస్తవాలను నిర్ధారించుకోవాలని కోరారు. కర్నూలు, ఆదోని, ఎమ్మిగనూరు, పత్తికొండ సబ్‌డివిజన్ల పరిధిలో గణేష్ ఉత్సవ కమిటీలు, ప్రజలతో శాంతియుత సమావేశాలు నిర్వహించి నిబంధనలపై అవగాహన కల్పించాలని పోలీసు అధికారులను ఆదేశించారు. గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించేందుకు జిల్లా ప్రజలు, ఉత్సవ నిర్వాహకులు, యువత, మత పెద్దలు, ప్రజాప్రతినిధులు, అన్ని వర్గాల వారు పోలీసు శాఖకు సహకరించాలని కోరారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్-112, డయల్-100కు లేదా స్థానిక పోలీసులను సంప్రదించాలని సూచించారు. కర్నూలు జిల్లా మత సామరస్యానికి ప్రతీకగా నిలిచేలా గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని ఎస్పీ విక్రాంత్ పాటిల్ జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## మెగా డీఎస్సీలో.. మోసగాళ్ళు..!

(మొదటి పేజీ తరువాయి ) :

అవసరం ఏర్పడింది. విచారణలో భాగంగా కొందరు కొత్తగా నియమితులైన ఉపాధ్యాయులు ఎలాంటి సెలవు సమాచారం లేకుండానే విధులకు హాజరు కావడం లేదని తెలుస్తోంది. వారిని సంప్రదించేందుకు అధికారులు ప్రయత్నించినప్పటికీ స్పందన లేదన్న ప్రచారం మరిన్ని అనుమానాలకు తావిస్తోంది. నిజంగా ధ్రువపత్రాలు చెల్లుబాటు కాకపోతే విధుల్లో కొనసాగుతున్న ఉద్యోగుల పరిస్థితి ఏమిటి? నియామక సమయంలో వారి సర్టిఫికెట్లను ఎవరు పరిశీలించారు? సంబంధిత క్రీడా సంఘాల నుంచి ధ్రువీకరణ తీసుకున్నారా? తీసుకుంటే ఎలా ధ్రువీకరించారు? అన్న ప్రశ్నలు ఇప్పుడు ముందుకు వస్తున్నాయి. ;;; ప్రస్తుతం క్రీడా సంఘాల వర్గాల్లో జరుగుతున్న చర్చ ప్రకారం బాల్ బ్యాడ్మింటన్, జూడో, హాకీ, సాఫ్ట్ బాల్ తో పాటు మరో రెండు క్రీడలకు సంబంధించిన ధ్రువపత్రాలపై అనుమానాలు ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ఇవి అధికారికంగా నిర్ధారణ కావాల్సి ఉంది. ధ్రువపత్రాలు నిజమైనవా? నకిలీవా? అన్నది సంబంధిత క్రీడా సంఘాలు, అధికారిక రికార్డుల పరిశీలనతోనే తేలనుంది. ఒకవేళ ఈ ధ్రువపత్రాలు నకిలీవని తేలితే.. వాటిని సృష్టించింది ఎవరు? అభ్యర్థులకు అందించింది ఎవరు? ధ్రువపత్రాల వెరిఫికేషన్‌లో లోపం ఎక్కడ జరిగింది? అనే ప్రశ్నలకు సమాధానాలు వెతకాల్సి ఉంటుంది.ఒక అభ్యర్థి టెట్ అర్హతను నిర్ధారించకుండా ఉద్యోగంలోకి ఎలా వచ్చారు? స్పోర్ట్స్ కోటా అభ్యర్థుల ధ్రువపత్రాలను సంబంధిత క్రీడా సంఘాలతో క్రాస్ వెరిఫికేషన్ చేశారా? చేయకపోతే ఎందుకు చేయలేదు? అన్న ప్రశ్నలు అధికారులను వెంటాడుతున్నాయి. బోగస్ ధ్రువపత్రాలతో ఉద్యోగాలు పొందినట్లు తేలితే సంబంధిత అభ్యర్థులపై చర్యలు తీసుకోవడంతో పాటు.. అలాంటి ధ్రువపత్రాలను జారీ చేసిన వారు, వాటిని ధ్రువీకరించిన వారు, నియామక ప్రక్రియలో వాటిని ఆమోదించిన వారి పాత్రపైనా విచారణ జరపాల్సిన అవసరం ఉంది.

## ఆదోనిలో.. దారుణం..!

(మొదటి పేజీ తరువాయి ) :



పెట్రోలును ఆమెపై పోసి నిప్పంటించి అక్కడి నుంచి పరారయ్యారు. నర్సమ్మ మంటల్లో చిక్కుకుని ఆర్తనాదాలు చేయడంతో తోటి కార్మికులు, స్థానికులు వెంటనే స్పందించి మంటలను ఆర్పేశారు. తీవ్ర గాయాలపాలైన ఆమెను 108 అంబులెన్స్ ద్వారా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి అత్యంత విషమంగా ఉండటంతో, మెరుగైన చికిత్స నిమిత్తం ఉన్నత ఆసుపత్రికి తరలించాలని వైద్యులు బంధువులకు సూచించారు. సమాచారం అందుకున్న ఆదోని మున్సిపల్ కమిషనర్ నయీం మహమ్మద్ ఆసుపత్రికి చేరుకుని నర్సమ్మను పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించాలని అక్కడి సిబ్బందిని ఆదేశించారు. పాత కక్షలతోనే పక్కా వ్యూహం: నర్సమ్మ భర్త శ్రీనివాస్ రెండేళ్ల క్రితం మృతి చెందగా, ఆమె తన ముగ్గురు పిల్లలను పోషించుకునేందుకు మున్సిపాలిటీలో పారిశుద్ధ్య కార్మికురాలిగా చేరింది. అయితే శిరీష భర్త చిన్న ఈరన్నతో నర్సమ్మకు వివాహేతర సంబంధం ఉందన్న అనుమానంతో ఇరువర్గాల మధ్య విభేదాలు మొదలయ్యాయి. గత ఫిబ్రవరిలో తన ఇంటిపైకి వచ్చి దాడి చేశారంటూ శిరీష, రాములమ్మ, హేమలపై నర్సమ్మ పోలీసులకు ఫిర్యాదు చేయగా, ఆ వివాదం లోక్ అదాలత్‌లో రాజీకి వచ్చింది. కాగా, జూన్ నెలలో చిన్న ఈరన్న తీవ్ర కడుపునొప్పితో మరణించడంతో క్రైమ్ నం. 142/2016 ఆ కుటుంబంలో కక్షలు మరింత తీవ్రరూపం దాల్చాయి. ఈ క్రమంలోనే ఈరన్న మరణానికి, కుటుంబ కలహాలకు ప్రతీకారంగా పక్కా పథకం ప్రకారమే ఈ దాడికి పాల్పడినట్లు ఆదోని టూ టౌన్ సీఐ రాజశేఖర్ రెడ్డి ప్రాథమికంగా నిర్ధారించారు. పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి, బాధితురాలి వాంగ్మూలం మేరకు రాములమ్మ, శిరీష, సుజాత,ఈరన్న సహా ముగ్గురు మహిళలు, మరో వ్యక్తిపై హత్యాయత్నం కేసు నమోదు చేసి గాలింపు చర్యలు ముమ్మరం చేశారు.

## ఎల్‌నినో ప్రభావంతో.. గగ్గోలు పెడుతున్న అన్నదాత..!

(మొదటి పేజీ తరువాయి ) :

గ్రామాలల్లో అధిక శాతం రైతులు పత్తి పంటలను సాగు చేసుకోగా వెంకటగిరి,గోరంట్ల గ్రామాలల్లో 90 శాతం మేరకు రైతులు ఉల్లి పంటలను సాగు చేసుకున్నారు. ఈ పంటలను సాగు చేసుకున్న రైతులకు ఎకరాకు 30వేల రూపాయల మేరకు పెట్టుబడులు పెట్టారు. ఇలా ఒక్కొక్క రైతు 5 ఎకరాల నుంచి పది ఎకరాలకు పైగానే ఉల్లి పంటలను సాగు చేసుకొని భారీగా పెట్టుబడులు పెట్టారు. ఇదే పంటను ఒక్క వెంకటగిరి గ్రామంలోనే 2వేల ఎకరాలకు పైగా ఉల్లి పంటలను సాగు చేసుకున్నట్లు వ్యవసాయ అధికారులు తెలుపుతున్నారు. ఇదే విధంగా కౌలుకు తీసుకున్న రైతులు కూడా రెట్టింపు పెట్టుబడులు పెట్టి కౌలు రైతులు వాపోతున్నారు. గ్రామానికి చెందిన గిడ్డారెడ్డి అనే రైతు 8 ఎకరాలల్లో ఉల్లి పంట సాగు చేయడానికి 2.5లక్షల మేరకు పెట్టబడి పెట్టినా వానల్లేక పంట అంతా ఎండి పోయిందని తీవ్ర విచారం వ్యక్తం చేశారు. రైతులు పరిస్థితి ఏటా గోడ దెబ్బ .. చెంప దెబ్బల్లా తయారైందని ఆవేదనం వ్యక్తం చేశారు. ఈ గ్రామ రైతులు ప్రతి ఏటా ఉల్లి పంటలనే అధికంగా సాగు చేసుకుంటున్నారు. అయితే ఈ పంట ద్వారా గత మూడేళ్ల నుంచి ఆశించిన మేరకు లాభాలు రావడం లేదని తీవ్ర నిరుత్సాహంలో ఉన్నారు. అందుకే ఈ ఏడాదైనా తమ ఆశలు ఫలించాలనే గంపెడు ఆశలతో భారీ స్థాయిలో ఉల్లి పంటలను సాగు చేసుకున్న రైతులకు భారీ ఎత్తున పంట నష్టాలు వాటిల్లాయి.

**కరువు ప్రాంతంగా ప్రకటించి ఆదుకోవాలని కూటమి ప్రభుత్వాని కోరుతున్న రైతులు :** ఎల్‌నినో ప్రభావంతో తలెత్తిన తీవ్ర వర్షాభావంతో అన్నదాత విలవిల్లాడుతోంది. సీజన్ సమయం ముగుస్తున్నా .. కురవని వానలకు సాగు చేసిన పంటన్నీ పూర్తిగా ఎండి పోవడంతో రైతులు పెద్దఎత్తున పంట నష్టాలకు గురయ్యారు. నష్ట పోయిన రైతులను తక్షణమే ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం కోడుమూరును కరువు మండలంగా ప్రకటించి ఆదుకోవాలని ఆయా గ్రామాల రైతులు కోరుతున్నారు.

## ఎల్‌ఐసీ లియాఫీ ఆదోనిశాఖ నూతన కమిటీ ఎన్నిక

- పాలసీదారులకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యం
- లియాఫీ యూనియన్ సభ్యులు







**ఆదోనిలీగల్, సెప్టెంబరు 06, ప్రభాతవార్త;** ఎల్‌ఐసీ లియాఫీ యూనియన్ ఆదోని శాఖ నూతన కార్యవర్గం శనివారం ఎన్నుకున్నారు. ఆదోని బ్రాంచి పరిధిలోని లియాఫీ జోనల్ లీడర్స్, డైనమిక్ లీడర్, కడప డివిజన్ లియాఫీ ప్రెసిడెంట్ జి.జయభారతరెడ్డి, మాజీ పీఎసటీ టీం ఆధ్వర్యంలో ఈసీ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశంలో ఆదోని బ్రాంచ్ ఏజెంట్ మిత్రుల సమక్షంలో నూతన కార్యవర్గాని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదోనిశాఖ నూతన కమిటీలో ప్రెసిడెంట్‌గా కె.వేణుగోపాల్‌రావు, జనరల్ సెక్రటరీగా పి.బడేసాబ్, ట్రెజరర్‌గా కె.పెద్దయ్యలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలసీదారులకు మెరుగైన సేవలు అందించడమే తమ లక్ష్యమన్నారు. ఎల్లవేళలా పాలసీదారులకు అందుబాటులో ఉండి సేవలందిస్తామని, ఖాతాదారుల సంక్షేమానికి కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకోబడిన వారిని యూనియన్ సభ్యులు అభినందించారు.

## రైతు కూలీలను ప్రభుత్వం ఆదుకోవాలి

: కరువు పరిస్థితుల్లో కుటుంబానికి నెలకు రూ.5 వేల ఆర్థిక సాయం అందించాలి: బాలు యాదవ్



**బనగానపల్లె, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త:** ఎల్నినో ప్రభావంతో ప్రకృతి సహకరించక వర్షాలు లేకపోవడంతో రైతులు, రైతు కూలీలకు ఉపాధి లేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బనగానపల్లె నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బాలు యాదవ్ అన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి రైతులు, రైతు కూలీలను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక విలేకరులతో బాలు యాదవ్ మాట్లాడుతూ.. కరువు పరిస్థితుల్లో రైతులు, రైతు కూలీల కుటుంబాలను ఆదుకునేందుకు ప్రతి కుటుంబానికి నెలకు రూ.5 వేల ఆర్థిక సహాయం, నిత్యావసర సరుకులు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. కరువు సమయంలో రైతులను ఆదుకోవడం ప్రభుత్వాల బాధ్యత అన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ మేరకు రూ.2 లక్షల రుణమాఫీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు సాగునీరు అందించి, వ్యవసాయ పనులు కొనసాగేలా చర్యలు తీసుకోవడంతో పాటు ఉపాధి కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలో నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగిపోవడంతో పేద, మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బాలు యాదవ్ అన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతుండటంతో సామాన్య ప్రజలు తమ ఆస్తులను అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. కరువు పరిస్థితులను ఎదుర్కొనేందుకు రాష్ట్ర ప్రభుత్వం వద్ద సరైన ప్రణాళిక లేదని ఆయన విమర్శించారు. రైతులు, రైతు కూలీలను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని, లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమాన్ని చేపడతామని బాలు యాదవ్ హెచ్చరించారు.

## 10వ తరగతి పాస్ అయిన వారికి టీచర్ ఉద్యోగాలా?

: స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టి ఆదేశాలు అందరూ పాటించాలి

**నంద్యాల, సెప్టెంబరు 6,ప్రభాతవార్తప్రతినిధి :** కూటమి ప్రభుత్వం అవినీతిలో కూరుకుపోయిందని 10వ తరగతి చదివిన వారికి టీచర్ పోస్టులా అంటు కూటిమి ప్రభుత్వంపై వైసిపి జిల్లా పార్టి అధ్యక్షులు కాటసానిరాంభూపాల్‌రెడ్డి ఆరోపించారు. అదివారము స్థానిక వైసిపి పార్టి కార్యాయంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో తీసుకోవాల్సిన వ్యూహంపై సమీక్ష సమావేశాము ఏర్పాటు చేశారు. ఈసందర్భముగా కాటసాని మాట్లాడుతూ డియస్సిలో అవినీతి జరిగిన కూడా తెలుగు దేశం పార్టిమేక పోతు గాంబీర్యము చేస్తున్నదని చెప్పారు. అలాగే స్థానిక సంస్థల ఎన్నికలను ప్రతి ఇంచార్జి ప్రత్యేక శ్రద్ద తీసుకోవాలని అయన చెప్పారు. ఇది రాబోవు సాదారణ ఎన్నికలకు పునాద ఇలాంటి వని ప్రతి ఒక్కరు వీటిని చాలెంజీగా తీసుకుని పని చేయాలని సూచించారు. ముఖ్యంగా మున్సపల్ ఎన్నికలు ఈ సారి ప్రత్యక్ష ఎన్నికలు నిర్వహిస్తున్నారు. వాటిని ఖచ్చితంగా మనము సద్వినియోగము చేసుకుని ఏకగ్రీవాలకు ఎక్కడ తావు లేకుండా చూడాలని చెప్పారు కింది స్థాయి కార్యకర్త బాగుంటేనే రాబోవు ఎన్నిక సమయంలో మన కోసం భుజము వడ్డి పని చేస్తాడని కావున ప్రతి ఇంచార్జి తప్పని సరిగా ఈ స్థానిక సంస్థ ఎన్నికలను తన ఎన్నికలుగా బావించి పని చేసి విజయానికి కృషి చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో 7 నియోజకవర్గాల ఇంచార్జిలు జిల్లా పరిషత్ చైర్మన్ పాపిరెడ్డి రాష్ట్రవాణిజ్య విబాగ సెక్రటరి చిక్కెపల్లి ప్రసాదరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్లమెంట్ స్థాయి కమిటీ సభ్యుడిగా బోయ భాస్కర్



**బనగానపల్లె, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త:** రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని జనసేన పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పార్లమెంట్ స్థాయిలో కమిటీలను ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా ప్రతి నియోజకవర్గం నుంచి ఒక సభ్యుడిని, పార్లమెంట్ స్థాయిలో ముగ్గురు కోఆర్డినేషన్ కమిటీ సభ్యులను, ఒక పార్లమెంట్ కోఆర్డినేటర్‌ను నియమించారు. జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ప్రకటించిన ఈ కమిటీలో నంద్యాల పార్లమెంట్ పరిధిలోని బనగానపల్లె నియోజకవర్గం నుంచి స్థానిక జనసేన పార్టీ నాయకుడు బోయ భాస్కర్‌ను కమిటీ సభ్యుడిగా నియమించారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ కమిటీ సభ్యుడిగా తనకు అవకాశం కల్పించడంపై బోయ భాస్కర్ స్పందిస్తూ.. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల కోసం ఏర్పాటు చేసిన కమిటీలో తనకు స్థానం కల్పించినందుకు జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తూ, కూటమి పార్టీల నాయకులతో సమన్వయంతో పనిచేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజార్టీ స్థానాల్లో విజయం సాధించే దిశగా జనసేన పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని బోయ భాస్కర్ తెలిపారు.

## నందీశ్వరస్వామికి విశేషపూజలు



**శ్రీశైలం ప్రాజెక్టు సెప్టెంబర్ 6, ప్రభాతవార్త :** లోక కల్యాణం కోసం దేవస్థానం నాడు ఆలయప్రాంగణంలోని నందీశ్వర స్వామికి (శనగల బసవన్న స్వామివారికి) విశేషార్చనలను నిర్వహించారు. త్రయోదశి రోజున దేవస్థానసేవగా (సర్కారీసేవగా) ఈ కైంకర్యం జరిపించబడింది. ప్రదోషకాలంలో అనగా సాయంసంధ్యాసమయంలో ఈ విశేషపూజలు నిర్వహించడం జరిగింది. ఈ విశేషార్చనలో ముందుగా లోకక్షేమాన్ని కాంక్షిస్తూ దేశం శాంతిసౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతి వైపరీత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి,పంటలు బాగా పండాలని,పాడి సమృద్ధిగా ఉండాలని,జనులందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు, వేదపండితులు సంకల్పాన్ని చెప్పడం జరిగింది. అనంతరం కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతిపూజను జరిపించబడింది. ఆ తరువాత నందీశ్వరస్వామికి శాస్త్రోక్తంగా పంచామృతాలతోనూ, ఫలోదకాలతో,మరియు మల్లికాగుండంలోని శుద్ధజలంతో అభిషేకం నిర్వహించారు. తరువాత నందీశ్వరస్వామికి అన్నాభిషేకం నిర్వహించ బడింది. వృషభసూక్తం మొదలైన వేదమంత్రాలతో శాస్త్రోక్తంగా ఈ విశేషాభిషేకాన్ని చేయడం జరిగింది. తరువాత నందీశ్వరస్వామివారికి నూతనవస్త్ర సమర్పణ, విశేషపుష్పార్చనలను చేశారు. అనంతరం నానబెట్టిన శనగలను నందీశ్వరస్వామికి సమర్పించడం జరిగింది. చివరగా స్వామికి నివేదన సమర్పించబడింది.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

**రుద్రవరం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:** మండలంలోని నరసాపురం పెట్రోలు బంక్ సమీపంలో మోటారు సైకిల్ ను కారు ఢీ కొన్న సంఘటనలో ఇద్దరికి తీవ్రగాయాలు అయ్యాయి. ఆదివారం జరిగిన ఈఘటనలో పోలీసులు తెలిపిన వివరాల మేరకు మండలూరు గ్రామానికి చెందిన గుర్రప్ప జంబులదిన్నె గ్రామానికి చెందిన దివాకర్ ఇద్దరు టి.లింగందిన్నె గ్రామంలో పని ముగించుకొని తిరిగి వస్తు నరసాపురం పెట్రోలు బంకు వద్ద పెట్రోలు వేయించుకోవడానికి వెళుతుండగా ఆళ్ళగడ్డ వైపు నుంచి తెలంగాణ రాష్ట్రానికి చెందిన కారు వెనుక వైపునుంచి మోటారుసైకిల్ ను ఢీ కొట్టడంతో వెను కూర్చోన్న గుర్రప్పకు తీవ్రగాయాలు కాగా దివాకర్‌కు గాయాలు అయ్యాయి అని పోలీసులు తెలిపారు. చికిత్స నిమిత్తం వీరిని నంద్యాలలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. గుర్రప్ప భార్య లక్ష్మీదేవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు హెడ్‌కానిస్టేబుల్ రవికుమార్ తెలిపారు.

## బేతంచెర్ల విద్యార్థికి నీట్‌లో సీటు



**బేతంచెర్ల, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:** పట్టణానికి చెందిన నల్లగట్ల దాశరధి అనే విద్యార్థి నీట్‌లో సీటు సంపాదించడం పట్ల పలువురు శనివారం అభినందలు తెలిపారు. పట్టణానికి చెందిన నల్లగట్ల శ్రీనివాసులు శారదల కుమారుడైన దాశరధి స్థానికంగా ఓ ప్రైవేట్ పాఠశాలలో 10వ తరగతి చదువుకొని అనంతరం వివిధ కళాశాలల్లో ఇంటర్ పూర్తిచేసుకొని నీట్ ప్రవేశపరీక్ష రాశారు. ర్యాంకు సాధించిన దాశరధికి నంద్యాల శాంతిరాం మెడికల్ కళాశాల నందు సీటు దక్కింది. సీటు దక్కడం పట్ల నాయిబ్రహ్మణ సంఘం ప్రతినిధులు, తల్లిదండ్రులు దాశరధిని అభినందించారు.

## రైతులు కూలీలే టార్గెట్

: ట్రాఫిక్ పోలీసులను చూస్తే అడలెత్తిపోతున్న ద్విచక్ర వాహనదారులు.

: మద్యం సేవించి వాహనం నడపకపోయినా సరే డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు..?



**ఆదోని అక్టోబర్ 5 ప్రభాతవార్త :** మద్యం సేవించి వాహనాలు ప్రమాదం రోజురోజుకు పెరగడంతో రాష్ట్ర ప్రభుత్వం మద్యం సేవించి వాహనాలు నడపకూడదని ఉద్దేశంతో ప్రమాదాల అడ్డుకట్ట వేసేందుకు డ్రంక్ అండ్ డ్రైవ్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేస్తున్నారు. కానీ ఆదోని పట్టణంలో మాత్రం డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు అదునుగా చేసుకొని కొందరు ట్రాఫిక్ పోలీసులు వైన్ షాపులు బార్ల దగ్గర నిల్చొని మద్యం సేవించి ఎవరు బయటకు వస్తే వాళ్లను టార్గెట్ చేసి డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులను నమోదు చేయించి వారి యొక్క టార్గెట్లను పూర్తిచేసుకుని చేతులు దులుపుకుంటున్నారు. మరికొందరు ట్రాఫిక్ పోలీసులైతే ఇంకొంచెం ముందుకు అడిగేసి మద్యం సేవించిన వారిని టార్గెట్ చేసి వారి వాహనం దగ్గరకు వెళ్ళగానే వాళ్లను డ్రంకన్ డ్రైవ్ అని స్టేషన్ బండి తీసుకెళ్తూ వాహనదారులను బంబేలెత్తిస్తున్నారు. అదేవిధంగా కొందరు గ్రామాల నుంచి రైతులు పనుల నిమిత్తం ఆదోని పట్టణానికి వచ్చి పనులు ముగించుకుని వెళ్తుంటే పంచలు కనపడితే అలాంటి వారిని నిలబెట్టి లైసెన్సులు ఆర్సి లంటూ ఇబ్బందులకు గురి చేస్తూ మరికొందరునైతే డ్రంక్ అండ్ డ్రైవ్ అని కేసులు నమోదు చేస్తూ ఇటీవల కాలంలో ఆదోని ట్రాఫిక్ పోలీసులు ఒక ఇద్దరు వ్యక్తులు మద్యం సేవించి వాహనం నడవకపోయినా వారి యొక్క వాహనాన్ని పోలీస్ స్టేషన్లో ఉంచుకొని డ్రంక్ అండ్ డ్రైవ్ అంటూ వారి వద్ద నుంచి కొంత మొత్తంలో డబ్బులు వసూలు చేసుకుని వదిలినట్లు సమాచారం. ఇదేంటంటే పై సార్ వాళ్లకు డబ్బులు ఇవ్వాలంటూ చెప్పు డబ్బులు వసూలు చేస్తున్నారు. కొందరు ట్రాఫిక్ పోలీసులు ఇదే పనిగా పని కట్టుకొని ద్విచక్ర వాహనం లను టార్గెట్ చేసి ముడుపులు తీసుకుని సొమ్ము చేసుకుంటున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇటీవల కాలంలో మద్యం సేవించిన వ్యక్తి బండి వెనుక భాగంలో కూర్చున్న ముందు వాహనం నడిపే వ్యక్తి మద్యం సేవించకపోయినా వెనక మద్యం సేవించిన వ్యక్తి ఉన్నందువలన డ్రంక్ అండ్ డ్రైవర్ కేసు నమోదు చేసినట్లు ప్రధాన వార్తాపత్రికలోనే వార్త ప్రచురితమైంది. విధంగా చూసుకుంటూ పోతే తెలిసింది కొంత మాత్రమే మీడియా ముందుకు రాకుండా ఇంకెన్ని జరుగుతున్నాయి అన్నది పలు అనుమానాలకు తావిస్తోంది. ఏదేమైనాప్పటికీ పై స్థాయి అధికారులు చొరవ చూపి ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది. పై స్థాయి అధికారులు ఇలాంటి వసూళ్లదారులపై అడ్డుకట్ట వేయకపోతే పోలీస్ వ్యవస్థకే మచ్చపడుతుంది ఇప్పటికైనా చొరవ చూపి ఈ అక్రమ వసూళ్లకు చెక్ పెడతారా లేదా వేసి చూడాలి....?

## శ్రీ గిరిలో సాంస్కృతిక కార్యక్రమాలు




**శ్రీశైలం ప్రాజెక్ట్ సెప్టెంబర్ 6, ప్రభాతవార్త.** దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్యకళారాధనలో) ఆదివారంనాడు నవరస కూచిపూడి అకాడమి, హైదరాబాదు వారిచే సంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ నృత్య ప్రదర్శన కార్యక్రమం నిర్వహించ బడింది. ఈ కార్యక్రమములో మహాగణపతిం, దక్షిణామూర్తి స్తోత్రం, జతిస్వరం, లింగాష్టకం, కాలభైరవాష్టకం, శివాష్టకం తదితర గీతాలకు, అష్టకాలకు అనఘ, దరహాసిని, చేతనశ్రీ, సహస్ర, సంగీత, అనన్య తదితరులు నృత్యప్రదర్శన చేశారు. కాగా ఈ నిత్య కళారాధనలో ఆయా రోజులలో హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడ్డాయి. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాధన కార్యక్రమాలు నిర్వహించ బడ్డాయి.

## రామాలయానికి రూ.లక్ష విలువైన విగ్రహాల విరాళం

దాత కంభగౌని సుబ్బరాయుడుగౌడ్‌కు ఘన సన్మానం

**బనగానపల్లె, సెప్టెంబర్ 6 ప్రభాత వార్త :** మండలంలోని పలుకూరు గ్రామంలోని రామాలయానికి కంభగౌని సుబ్బరాయుడు గౌడ్ రూ.లక్ష విలువైన శ్రీరాముడు, సీత, లక్ష్మణుడు, ఆంజనేయస్వామి విగ్రహాలను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా శ్రీ జేకేఆర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జేఎస్ఎస్ బ్రహ్మానందచారి ఆధ్వర్యంలో సుబ్బరాయుడుగౌడ్‌ను ఘనంగా సన్మానించారు. అనంతరం బ్రహ్మానందచారి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని దేవాలయాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. కాశీ, తిరుపతి వంటి పుణ్యక్షేత్రాల్లో దానం చేస్తే ఎలాంటి పుణ్యం లభిస్తుందో, గ్రామీణ ప్రాంత దేవాలయాల అభివృద్ధికి దానం చేసినా అదే పుణ్యం లభిస్తుందని అన్నారు. ప్రముఖ వేద పండితుడు శ్రీకాంత్‌శర్మ ఆధ్వర్యంలో ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కంభగౌని సుబ్బరాయుడుగౌడ్, కేఈ వెంకటసుబ్బయ్యగౌడ్ కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు ప్రసాద వితరణతో పాటు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాం పుల్లారెడ్డి, బీసీ నాయకుడు కే. శివకృష్ణ, కంభగౌని సురేష్‌గౌడ్, గడేకారి అంజి, భక్తబృందం, కంభగౌని కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# సాహిత్యమే జీవనయానంగా అజీజ్ రవీంద్ర విద్యాసంస్థల అధినేత జి.పుల్లయ్య

**ఆధునికత శిల్ప రంగులద్దుకున్న జీవనయానం సాహితీ స్రవంతి రాష్ట్ర అధ్యక్షులు కెంగార మోహన్ కేంద్రం బుక్ పోస్ట్ ను పునరుద్ధరించాలి చంద్రశేఖర్ కల్కూర**



**కర్నూలు సీటీ, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త :** తెలుగు సాహిత్యంలో కథ నవల నాటకం వంటి అన్ని ప్రక్రియలను రాసిన అజీజ్ జీవితమే సాహిత్యంగా కొనసాగుతున్నదని అది ఆయన జీవనయానమని పుస్తకావిష్కరణ చేసిన రవీంద్ర విద్యాసంస్థల అధినేత జి.పుల్లయ్య అన్నారు. ఆదివారం ఉదయం టిజివి కళాక్షేత్రంలో సాహితీ స్రవంతి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అజీజ్ రాసిన నాటకం జీవనయానం ఆవిష్కరణ జరిగింది. ఆవిష్కరణ అనంతరం ఆయన మాట్లాడుతూ సమాజానికి దగ్గరగా ఆయన రచనలు ఉంటాయని అరుదైన కృషితో రచనలు చేస్తున్నారని అన్నారు. గాడిచర్ల ఫౌండేషన్ అధ్యక్షులు చంద్రశేఖర కల్కూర మాట్లాడుతూ రచయితలు పుస్తకాలు వేసుకుని ఉచితంగా పంపిణీ చేస్తున్నారని ఎవరికైనా పంపుదామంటే పోస్టల్ చార్జెస్ విపరీతంగా పెరిగాయని గతంలో బుక్ పోస్టు ఉండేదని దాన్ని రద్దు చేయడం వల్ల రచయితలు ఎవరికి పుస్తకాలు పంపలేని స్థితిలో ఉన్నారని పోస్టల్ శాఖ బుక్ పోస్ట్ ని తిరిగి ప్రారంభించాలని లేకపోతే ఉద్యమం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. అజీజ్ రచనలు సామాన్య పాఠకులందరికీ చేరాలని ఆకాంక్షించారు. రాయలసీమ విశ్వవిద్యాలయం అసిస్టెంట్ ప్రొఫెసర్, ప్రరవే రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ జి అరుణ పుస్తకాన్ని సమీక్షిస్తూ జీవనయానం నాటకం వైవిధ్యమైన శిల్పంతో కొనసాగుతున్నదని సగటు మనిషి పడే సంఘర్షణ తో కూడిన కథాంశం ఇందులో ప్రాధాన్యత సంతరించుకున్నదని అన్నారు. ఇందులోని పాత్రలు కంటతడి పెట్టిస్తాయని అన్నారు. సాహితీ రాష్ట్ర కార్యదర్శి జంధ్యాల రఘుబాబు మాట్లాడుతూ తన రచనలో పాత్రలను అద్భుతంగా సృష్టించారని పాత్రల చిత్రణ హృదయానికి హత్తుకునేలా రాస్తారని ఇది అజీజ్ కే సాధ్యమని అన్నారు. సాహితీ స్రవంతి రాష్ట్ర అధ్యక్షులు కెంగార మోహన్ మాట్లాడుతూ జీవనయానం నాటకం ఆధునికత రంగుల అద్దుకున్నదని ఇందులోని శిల్పం వస్తువు వైవిధ్యభరితంగా సాగుతున్నదని అన్నారు. మానవీయ మానవత్వంతో కూడిన సమాజాన్ని రచయిత ఈ నవలలో కోరుకుంటాడని అటువంటి సమాజం కోసం రచయితలు కృషి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. తెలుగు నవలా సాహిత్యంలో చారిత్రక రచనలు అందించిన ఘనత ఒక్క అజీజ్ కె సాధ్యమని అన్నారు. తెలుగు కళా స్రవంతి అధ్యక్షులు ఇనాయతుల్లా మాట్లాడుతూ అజీజ్ సాహిత్య జీవితానికి జీవన సాఫల్య పురస్కారం రావలసిన అవసరం ఉందని అన్నారు. దాదాపు 30 రచనలు చేసిన అజీజ్ కు అనేక పురస్కారాలు రావలసిన ఆవశ్యకత ఉందని ఈ దిశగా కర్నూలు సాహిత్య కార్లు కృషి చేయాలని ఆకాంక్షించారు. అనంతరం అజీజ్ మాట్లాడుతూ జీవనయానం రేడియో నాటకం అని దానిని పరిధి విస్తృతమైనదని సంక్షిప్తీకరించడం సామాన్య విషయం కాదని అన్నారు. ఈ నాటకం ఇప్పటికే అనేక ప్రశంసలు పొందిందని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. సభలో ముద్రిక కళా స్రవంతి అధ్యక్షులు పి భాస్కర్, సాహితీ స్రవంతి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆవుల చక్రపాణి యాదవ్ నాయకులు డి పార్వతయ్య తదితరులు పాల్గొన్నారు. సభలో వక్తలను ఘనంగా సత్కరించారు.

# 18 అంగన్వాడీ ఆయా పోష్టులకు దరఖాస్తుల ఆహ్వానం

**నందికొట్కూరు,సెప్టెంబర్ 6,ప్రభాతవార్త:**



నందికొట్కూరు ఐసిడియస్ ప్రాజెక్టు పరిధిలోని ఖాళీగా ఉన్న 18 అంగన్వాడీ ఆయా పోష్టుల నియామకానికై అర్హులైన మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సి.డి.పి.ఓ మంగావళి తెలిపారు. నందికొట్కూరు మండలంలో నందికొట్కూరులో 6లో 1(బిసిసి), 31వ కేంద్రంలో 1(ఓసి), 28వ కేంద్రంలో 1(ఎస్సీ-3), 10వ కేంద్రంలో 1(బిసి.డి),15వ కేంద్రంలో 1(బిసి. బి), 18 వ కేంద్రంలో 1(బిసి..ఈ) నాగటూరు 2వ కేంద్రంలో (బిసి.ఏ) బ్రాహ్మణకొట్కూరు 3వ కేంద్రంలో 1(ఓసి), మిడుతూరు మండలం చౌట్కూరు 3వ కేంద్రంలో 1 (బిసి..డి), మిడుతూరు 1వ కేంద్రంలో (బిసి.ఏ), 49 బన్నూరు కేంద్రంలో 1(ఓసి), పగిద్యాల మండలం. ఆంజనేయనగర్ 1(ఓసి ఈడబ్ల్యూఎస్), పాములపాడు మండలం.మిట్టకందాల 3వ కేంద్రంలో (బిసిసి), ఇస్కాల 3వ కేంద్రం 1 (ఓసి), సిద్దేశ్వరం 1(బిసి.బి), జి.వీరాపురం కేంద్రం 2లో 1(ఓసి), ఎర్రమఠం 2లో 1 (ఓసి)విహెచ్), దుద్యాల 1వ కేంద్రంలో 1(ఓసిఈడబ్ల్యూఎస్) ఖాళీలు ఉన్నాయని సిడిపిఓ పేర్కొన్నారు. అభ్యర్థి తప్పని సరిగా 10వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలని, 01.07.2026 నాటికి 21 ఏళ్ళు వయస్సు నిండి 35 ఏళ్ళ లోపు వారై ఉండాలని, అభ్యర్థి తప్పని సరిగా వివాహితురాలై మరియు స్థానిక నివాసితురాలై ఉండాలి(మున్సిపాల్టికి సంభంధించిన అదే వార్డు వారు, గ్రామంలో అదే గ్రామానికి చెందిన వారై ఉండాలని ఆమె పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ జనావాస ప్రాంతాల్లో అభ్యర్థినీలలో 21 వయస్సు నిండిన వారు లేనిచో దిగువ వయస్సు18ఏళ్లు నిండిన వారిని పరిగణంలోనికి తీసుకోవడం జరుగుతుందన్నారు. దరఖాస్తు చేసుకునేవారు పుట్టిన తేదీ, వయస్సు, కుల ధృవీకరణ పత్రం, (ఎస్సీ అభ్యర్థినీలు ప్రభుత్వ ఉత్తర్వుల సంఖ్య 18.04.2025 ప్రకారం వారి యొక్క కులం ఏ గ్రూపు వర్తిస్తుందో తెలియజేసే ధృవీకరణ పత్రం జతచేయాలి, వితంతువులు భర్త ధృవీకరణ పత్రం, వికలాంగులు సదరన్ వారు జారీ చేసిన సర్టిఫికెట్ , ఆధార్ కార్డు, రేషన్ కార్డు తప్పని సరి అని ఆమె పేర్కొన్నారు. దరఖాస్తు వెంట అవసరమగు ధృవ పత్రాలు, జిరాక్స్ కాపీలను (అటేస్టేషన్) చేయాలి, జతపరిచి సంభంధజత సిడిపిఓ కార్యాలయమునకు ఈనోటిఫికేషన్ వెలువడిన తేదీ ఉదయం 10.30 గంటల నుండి 18.09.2026 సాయంత్రం 5 గంటల లోపు కార్యాలయం పనివేళలలో సమర్పించాలని సిడిపిఓ తెలిపారు.

# శ్రీ చింతముని స్వామి రాజగోపురం నిర్మాణానికి భూమిపూజ



**ఆస్పరి,సెప్టెంబరు 6,ప్రభాతవార్త:** మండల పరిధిలోని తంగరడోన గ్రామంలో వెలసిన శ్రీచింతలమునిస్వామి ఆలయం నందు రాజగోపురం నిర్మాణం కొరకు ఆదివారం ఆలయ కమిటీ, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఉదయం 9.30 గంటలకు ఆలయం ముందు అర్చకులు ఎన్.రంగయ్య, రంగస్వామి భూమిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతు శ్రీ చింతలమునిస్వామి ఆలయం ముందు రాజగోపురం నిర్మించేందుకు గ్రామంలోని ప్రతి ఒక్కరు సహాకరించాలని కోరారు. ఇలాంటి దైవ కార్యక్రమానికి గ్రామంలో ప్రతి ఒక్క కుటుంబం ముందుండాలన్నారు. ఈ పూజా కార్యక్రమంలో గ్రామ పెద్దలు సీతారామిరెడ్డి, గోపాల్‌రెడ్డి, వెంకన్న, పులికొండ రంగన్న, నరసింహారెడ్డి, ఎంపిటిసి నరసన్న, మల్లేశప్ప, కృష్ణమూర్తి, దస్తగిరి, వెంకటేష్, అడివప్పస్వామి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ స్వామి అమ్మవార్లకు పల్లకీ ఉత్సవం.



**శ్రీశైలం ప్రాజెక్టు సెప్టెంబర్ 6, ప్రభాతవార్త :** లోకకల్యాణంకోసం దేవస్థానం ఆదివారం రాత్రి శ్రీ స్వామిఅమ్మవార్లకు పల్లకీ ఉత్సవం నిర్వహించారు. ఈ పల్లకీ ఉత్సవం ప్రతి ఆదివారం, పౌర్ణమి మరియు మూలా నక్షత్రం రోజులలో దేవస్థాన సేవగా (సర్కారి సేవగా) జరిపించ బడింది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా అమ్మవారి ఆలయ ఆశీర్వచన మండపంలో లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవాసంకల్పాన్ని పఠిస్తారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతిపూజ జరిపించ బడుతుంది. అనంతరం శ్రీ స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో వేంచేబు చేయించి శాస్త్రోక్తంగా షోడశోపచారపూజలు జరిపించబడ్డాయి.

# పోలకల్‌లో సర్ పై ఓటర్లకు అవగాహన

**సి. బెళగల్, సెప్టెంబర్ 6 ప్రభాత వార్త:** మండలంలోని పోలకల్ గ్రామంలో బూత్ నంబర్ 151 పరిధిలో బీఎల్ఓ రఫీ ఆధ్వర్యంలో సర్ పై ఓటర్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఓటర్ల జాబితాలో తప్పుల సవరణ, నూతన ఓటరు నమోదుకు దరఖాస్తు చేసే విధానంపై ప్రజలకు వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకుని తమ వివరాలను సరిచూసుకోవాలని సూచించారు.



# ఐరనగల్లులో కనకదాస్ విగ్రహ ఆవిష్కరణ

**కర్నూలు సీటీ, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త :**



కోసిగి మండలం ఐరనగల్లు గ్రామంలో కురువ కులస్థుల ఆరాధ్యదేవుడు శ్రీ భక్త కనకదాస్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కురువ సంఘం ప్రధాన కార్యదర్శి గుడిసె శివన్న యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు కురువ శివరాం పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కనకదాస్ విగ్రహం ఏర్పాటు చేసిన ఐరనగల్లు గ్రామ కురువ సంఘం సభ్యులు నరసన్న ,భీమన్న, రాఘవేంద్ర, మెడి రంగయ్య, మాజీ సర్పంచ్ లు శ్రీరాములు, రామాంజనేయులు, సొమప్ప, అళప, రంగయ్య, అయ్యప్ప, తిరుమల,మలయ, నాగరాజు, కనకదాసు యూత్ సభ్యులందరూ ఐక్యంగా ఉండాలని తమ మార్క్ ఏమిటో అవసరం వచ్చినప్పుడు చూయించండి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రఘురాం చేట్నహల్లి వీరనాగప్ప పాల్గొన్నారు.

# రాష్ట్ర మహాసభలను జయప్రదం చేద్దాం:అఖిల భారత రైతు కూలీ సంఘం




**ఎమ్మిగనూరు టౌన్,సెప్టెంబర్ 6,ప్రభాతవార్త:** రైతులు, వ్యవసాయ కూలీల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని అఖిల భారత రైతు కూలీ సంఘం నాయకులు పిలుపునిచ్చారు. ఈ నెల 11, 12 తేదీల్లో అనంతపురం పట్టణంలో నిర్వహించనున్న అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర మహాసభలను రైతులు, కూలీలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఎమ్మిగనూరు పట్టణంలోని ఐఎఫ్‌టీయూ కార్యాలయం సమీపంలో ఆదివారం అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్లను విడుదల చేశారు. జిల్లా కార్యవర్గ సభ్యుడు కే. జయన్న అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఎస్. రాజు, కార్యదర్శి బి.ఏ. షేక్ మాట్లాడుతూ.. గత రెండేళ్లుగా సరైన వర్షాలు లేక, పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లభించక రైతులు తీవ్రంగా నష్టపోయి అప్పుల పాలయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఏడాదైనా కాలం కలిసి వస్తుందనే ఆశతో రైతులు పాత అప్పులకు తోడు కొత్త అప్పులు చేసి వ్యవసాయం చేపట్టారని తెలిపారు. ఎకరాకు సుమారు రూ.30 వేల నుంచి రూ.50 వేల వరకు పెట్టుబడి పెట్టి మొక్కజొన్న, పత్తి, మిరప, మినుము, సోయాబీన్ తదితర పంటలను సాగు చేస్తున్నారని చెప్పారు. అయితే వర్షాలు సకాలంలో కురవకపోవడంతో బావులు, చెరువుల్లో నీరు అడుగంటిపోయి పంటలు ఎండిపోతున్నాయని పేర్కొన్నారు.పంటలు ఎండిపోవడంతో చేసేదేమీ లేక వాటిని పశువులకు మేతగా వదిలేస్తున్న పరిస్థితి నెలకొందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతుల అన్ని రకాల పంట రుణాలను మాఫీ చేసి, కొత్త రుణాలు అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రబీ పంటలకు అవసరమైన విత్తనాలు, ఎరువులను ఉచితంగా అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ నాయకులు కే. ప్రసాద్, కే. అనీఫ్, కిష్టప్ప, రైతు కూలీ సంఘం నాయకులు నల్ల అన్న, సులేమాన్, లక్ష్మన్న, ఏసన్న తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయం సమీపంలో పేరుకుపోయిన చెత్త చెదారం

**: దర్గంధం అంటున్న కాలనీ వాసులు**



**గోనెగండ్ల, సెప్టెంబరు 6, ప్రభాతవార్త** మండల కేంద్రమైన గోనెగండ్లలోని బీసీకాలనీ లో నాలుగవ సచివాలయం సమీపంలో చెత్త చెదారం తో కంపు కొడుతున్నాయి. చెత్త చెదారం కుళ్లి పోయి మరింత దుర్గంధం కొడ లతు దోమలు ఈగలకు నిలయంగా మారిందని కాలనీ వాసులు తెలుపుతున్నారు. చెత్త చెదారం చేరడతో అక్కడికి విషసర్పాలు సంచరిస్తున్నాయని రాత్రిపూట ఆరుబయటకు వచ్చేందుకు పిల్లలు, మహిళలు, వృద్ధులకు ఇబ్బందిగా మారిందని కాలనీ వాసులు అంటున్నారు. సచివాలయ సమీపంలో చెత్త చెదారం వేయటం ఏమిటని కాలనీ వాసులు ప్రశ్నిస్తున్నారు. వేసిన చెత్త వల్ల ఈగలు దోమలు ప్రభలడం తో అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని కాలనీ వాసులు వాపోతున్నారు. గత రెండేళ్లుగా గోనెగండ్ల మండలంలో డెంగ్యూ వ్యాధి అధికంగా సోకుతుంది. కావున వైద్యఆరోగ్య సిబ్బంది, పంచాయతీ సిబ్బంది చర్యలు తీసుకోవాలి. సచివాలయ సమీపంలో ఉన్న చెత్తను శుభ్రం చేయాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల సపోర్టు టీం సభ్యుడిగా నాయకల్లు బాబ్జి

**వెల్దుర్తి,సెప్టెంబర్ 6,ప్రభాతవార్త :**



కర్నూలు పార్లమెంట్ స్థానిక సంస్థల ఎన్నికల సపోర్టు టీం సభ్యుడిగా నాయకల్లు బాబ్జిని నియమించారు. జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం శనివారం స్థానిక సంస్థల ఎన్నికల కోఆర్డినేటర్, కోఆర్డినేటర్ టీం, సపోర్ట్ టీం కమిటీ నియామకాన్ని విడుదల చేశారు. ఈ కమిటీలో కర్నూలు జిల్లా పత్తికొండ నియోజకవర్గం మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణానికి చెందిన జనసేన పార్టీ జిల్లా నాయకులు బాబ్జిని స్థానిక సంస్థల ఎన్నికల సపోర్టింగ్ సభ్యుడిగా నియమించబడ్డారు. ఈ నియామకంపై వెల్దుర్తి మండల జనసేన పార్టీ కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు నాయకల్లు బాబ్జి మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షులు డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ అడుగుజాడల్లో నడుచుకుంటానన్నారు. జనసేన పార్టీని గ్రామస్థాయి నుంచి బలోపేతం చేసేందుకు కృషి చేస్తానన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన సత్తా చాటి చూపిస్తామన్నారు.

# కోలాహలంగా నాలుగవ రోజు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**- 7న భారీ ఎత్తున పల్లకి సేవ**



**నందికొట్కూరు,సెప్టెంబర్ 6,ప్రభాతవార్త:** శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలలో భాగంగా కాలేజీ రోడ్డున ఏర్పాటు చేసిన మంటపంలో నాలుగవ రోజు వేడుకలు కోలాహలంగా జరిగాయి. ఆదివారం శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రభోదానందయోగీశ్వరుల వారి ఆశీస్సులతో త్రైత సిద్ధాంతము వారి ఆధ్వర్యంలో నందికొట్కూరు శాఖ వారు ఉదయం స్వామివారికి విశేష పూజలు చేసి తీర్థప్రసాదాలు భక్తులకు అందజేశారు. 7వ తేదీ ముగింపుల సంధర్భంగా ఉదయం ప్రత్యేక పూజలు అనంతరం అత్యంత వైభవంగా అలంకరించిన పల్లకిలో సామివారు (శ్రీకృష్ణ ప్రతిమ) ఆశీనులై అశేష భక్తజనుల మధ్య పట్టణంలో ఊరేగింపుగా తిరుగుతు భక్తులకు దర్శనం ఇస్తారని నిర్వాహకులు తెలిపారు. కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పల్లకి సేవను జయప్రదం చేయాలని ప్రభోద సేవా సమితి ఇందూ జ్ఞానదేవిక వారు తెలిపారు.

# రాష్ట్రంలో తొలిసారిగా మున్సిపల్ పోరు జర్నలిస్టు

**నంద్యాల, సెప్టెంబరు 6,ప్రభాతవార్తప్రతినిధి :**



రాష్ట్రంలో అక్టోరు మాసములో జరుగునున్న మున్సిపల్ పోరులో నేటి వరకు ఎక్కడ లేని విదముగా తొలిసారిగా మున్సిపల్ పోరు జర్నిలిస్టు చైర్మన్ అభ్యర్థిగా రంగ ప్రవేశం చేస్తున్నారు.గతంలో అన్నిప పార్టీలు జర్నలిస్టులను వారి ప్రచారమునకు వాడుకున్నారు తప్ప ఏ పార్టీ జర్నలిస్టులకు ప్రాదన్యాత ఇవ్వలేదు ఇలాంటి సమయంలో ప్రముఖ పారిశ్రామిక వేత్త గోళ్ల రాజేష్ మొదటి సారి మున్సిపల్ ఎన్నికల పోరు తలపడుతూ ఏ పార్టీ నేటికి అభ్యర్థులకు ప్రకటించ లేదు కాని ఈయన మాత్రమే నోటిఫికేషన్‌కు ముందు తమ అభ్యర్థి జర్నిలిస్టు నూరుబాష(న్యూస్‌నైని) రిపోర్టరు తమ చైర్మన్ అభ్యర్థిగా ప్రకటించి పాత్రికేయుల పట్ల తనకు ఉన్న గౌరవాన్ని చాటుకున్నారు. గోళ్ల రాజేష్ రాజకీయ రంగ ప్రవేశము కూడా తొలిసారి ఈయన ప్రజలకు చేస్తున్న సేవలు అన్ని ఇన్నికావు. కులమతాలకు అతీతంగా చివరకు ఇప్పటి వరకు ఏ పార్టీ నాయకులు కూడా పాత్రికేయులకు అదుకున్న డాఖనాలు లేవు. అలాంటిది ఈయన ఏకంగా పాత్రికేయులకునెల కే 1500 గౌరవ వేతము ఇస్తున్నారు. ఇదే ఇక ఎత్తు అయితే తాను మొదటి సారి రంగ ప్రవేశము చేస్తున్న సమయంలో ప్రాదన్యాత కూడా పాత్రికేయులకే ఇవ్వడం అంటే అయన గురించి వేరు చెప్పనక్కర లేదు. అయన అశయం పలించాలని ప్రతి పాత్రికేయుడు అశిద్దాం

# దళితుల హక్కులను కాలరాస్తే సహించం



**తుగ్గలి,సెప్టెంబర్ 6,ప్రభాతవార్త:** దళితుల హక్కులను కాలరాస్తే సహించేది లేదని ఎంఆర్పీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి రాంకొండ వెంకటేష్ మాదిగ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులికొండ మాదిగ స్పష్టం చేశారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఉసిరిపాటి బ్రహ్మయ్య మాదిగ ఇచ్చిన పిలుపు మేరకు ఈ నెల 10న విజయవాడలో జరిగే దళిత మహాగర్జన సభను దళితులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఆదివారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతు రాష్ట్రంలో దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని, దళితులకు అందాల్సిన ప్రభుత్వ సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలన్నారు. అలాగే రాజ్యసభతో పాటు చట్ట సభల్లో మాదిగలకు తగిన ప్రాధాన్యత కల్పించాలని, రాజ్యాంగం కల్పించిన హక్కులు, అవకాశాలు మాదిగలకు పూర్తిస్థాయిలో అందేలా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. దళితుల హక్కులు, ఆత్మగౌరవం, సామాజిక న్యాయం కోసం నిర్వహిస్తున్న దళిత మహాగర్జనకు ప్రతి ఒక్కరు సంఘటితంగా తరలిరావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్పీఎస్ జిల్లా కో-కన్వీనర్ బొంతల నరసింహులు, ముత్యాల ఈశ్వరయ్య, జిల్లా నాయకులు గోపాల ఉచ్చూరప్ప, ముత్యాల ప్రసాద్, రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# నేరచరిత్రను విడిచి సత్ప్రవర్తనను అలవరుచుకోండి



**తుగ్గలి,సెప్టెంబర్ 6,ప్రభాతవార్త:** రౌడీషీటర్లు నేరచరిత్రను విడిచిపెట్టి సత్ప్రవర్తనతో జీవించాలని తుగ్గలి ఎస్సై నరేష్ పేర్కొన్నారు. ఆదివారం తుగ్గలి పోలీసు స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లను స్టేషన్‌కు పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సంధర్మంగా ఎస్సై మాట్లాడుతు ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధంగా వ్యవహారించవద్దని సూచించారు. రౌడీయిజం, బెదిరింపులు, గొడవలకు దూరంగా ఉండాలని హితువు పలికారు. రౌడీషీటర్ల కదలికలపై నిరంతరం పోలీసుల నిఘా ఉంటుందన్నారు. పోలీసుల సూచనలను పాటిస్తూ సమాజంలో భాధ్యాతాయుత పౌరులుగా మెలగాలన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై, కానిస్టేబుల్ పాల్గొన్నారు.

# మండలంలో 20 మంది ఉపాధ్యాయులకు సన్మానం



**నందికొట్కూరు,సెప్టెంబర్ 6,ప్రభాతవార్త:** మండల పరిధిలోని వివిధ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న 20 మంది ఉపాధ్యాయులను ఉపాధ్యాయ దినోత్సవం సంధర్భంగా వారిని ఘనంగా సన్మాంచారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొని మండల విద్యాశాఖ అధికారులు అల్లూరు జిల్లా పరిషత్ హైస్కూల్ నందు విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుడు బి.వి.ఎన్.ప్రసాద మండల స్తాయి ఉత్తమ ఉపాధ్యాయుడుగా ఎంపిక కావడంతో ఆయన ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓలు రామిరెడ్డి, శ్రీనువాసులు, ఉపాద్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీకృష్ణ గ్రామోత్సవం



**బేతంచెర్ల, సెప్టెంబర్ 6, ప్రభాతవార్తః** శ్రీకృష్ణా జన్మాష్టమి సందర్భంగా పట్టణంలోని గాయత్రినగర్ కాలనీలు ప్రత్యేకంగా ఏర్పాటు చేసి మండపంలో కొలువైన శ్రీకృష్ణున్ని గ్రామోత్సవం ఆదివారం అంగరంగ వైభవంగా జరిగింది. ప్రబోధ సేవా సమితి, హిందూ జ్ఞానవేదిక త్రైత సిద్ధాంతం ఆధ్వర్యంలో పట్టణ పురవీధుల గుండా పల్లకీపై కూర్చొబెట్టి గ్రామోత్సవం నిర్వహించడం జరిగింది. వందలాది మంది చిన్నారులు, మహిళలు, కోలాటం చేస్తు శ్రీకృష్ణ భక్తిగీతాలను అలపిస్తు గ్రామోత్సవం నిర్వహించారు. పట్టణంలోని భక్తులు స్వామివారిని దర్శించుకొని తరించారు.

# కెసీ కెనాల్ తూడిచర్ల కాల్వకు నీటిని విడుదల చేసిన.. ఎమ్మెల్యేలు బుడ్డా, గౌరు చరితారెడ్డి

**- తాగునీటి అవసరాల కొరకే నీటి విడుదల**
**- విపత్తును ఎదుర్కొనేందుకు ప్రభుత్వ సూచనలు పాటించాలి**



**పాములపాడు,, సెప్టెంబర్ 6, ప్రభాతవార్తః** పాములపాడు మండలం కెసి కెనాల్ 120 కిలోమీటర్ల వద్ద శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి తూడిచెర్ల కెసి కెనాల్ లాకెన్స్‌లకు పూజలు నిర్వహించి నీటిని విడుదల చేశారు. అనంతరం జలహారతి ఇచ్చి కృష్ణా జలాల్లో చీర సారె వదిలారు. అనంతరం ఏర్పాటు చేసిన రైతుల సమావేశంలో గౌరు చరితారెడ్డి మాట్లాడుతూ ఈసంవత్సరం 30 శాతం మాత్రమే వర్షపాతం నమోదు అయిందని, మహారాష్ట్ర, కర్నాటకలో కురిసిన వర్షాలకు వచ్చిన కృష్ణాజలాలను తెలంగాణ 34 శాతం, ఆంధ్రప్రదేశ్ 66 రేషియోన నీటిని వాడుకోవాల్సి ఉందన్నారు. ఈసంవత్సరం విపత్తును ఎదుర్కొనేందుకు రైతులు, ప్రజలు సహకరించాలని కేవలం తాగునీటికి మాత్రమే నీరు వదులుతున్నట్లు తెలిపారు. బుడ్డా రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావం భారతదేశమే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా ఉందన్నారు. యూరఫ్ దేశం ఎప్పుడు ఎండ చూడని చల్లటి దేశాలు కూడ



ఎల్‌నినో ప్రభావంతో ఈసంవత్సరం అత్యధిక ఎండలతో వణుకుతున్నాయన్నారు. ప్రపంచమంతా ఈప్రభావం ఉందని రైతులు, ప్రజలు ఈ విపత్తును ఎదుర్కొంనేందుకు ప్రభుత్వానికి సహకరించాలన్నారు. కృష్ణా జలాలను మొదటి విడతగా 10 రోజులు, పశువులకు, మనుష్యులకు తాగునీటి నిమిత్తం వదలడం జరిగింది. రెండవ విడత కూడ మళ్లీ పదిరోజులు వదలడం జరుగుతుందని 2027 జూన్ వరకు ఈప్రభావం ఉండవచ్చని కేవలం తాగునీటి నిమిత్తం బోర్లు, బావులు రిచార్జీ అయే ్యందుకు (భూగర్భజలాలు పెరిగేందుకు) నీటిని వదులుతున్నట్లు తెలిపారు. కెసి రైతులు ఏవరు పంటలు వేసుకోకూడదని తెలిపారు. నందికోట్కూరు, శ్రీశైలం, పాణ్యం నియోజకవర్గాల్లో తాగునీటి నిల్వకు ఎస్ఎస్ ట్యాంకులు లేవని, కెసి కెనాల్, కుంటల ద్వారా నీటిని నింపుకునేందుకు వదులుతున్నట్లు తెలిపారు. రైతులు, ప్రజలు నీటిని వృధాచేయకుండా పొదుపుగా వాడుకోవాలని సూచనలు చేశారు. ఈకార్యక్రమంలో కెసీ కెనాల్ ఈఈ ప్రతాప్, డిఈలు ఎన్ ప్రసాద్, రవికుమార్, నీటి సంఘం చైర్మన్ బనూ ్నరు పరమేశ్వర్‌రెడ్డి, నీటి సంఘం అధ్యక్షులు తిమ్మారెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు హరినాథ్‌రెడ్డి, యాదవ సంఘం రాష్ట్ర డైరెక్టర్ వెంకటేశ్వర్లు యాదవ్, ఏఈ శ్రీనివాస్ నాయక్, వర్కు ఇన్‌స్పెక్టర్ నాగేశ్వరుడు, వివిధ గ్రామాల టీడీపీ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## 24తో ముగియనున్న జిల్లా పరిషత్ చైర్మన్ పదవి



**నంద్యాల, సెప్టెంబరు 6,ప్రభాతవార్తప్రతినిధి :** ఉమ్మడి కర్నూలుజిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి (వైసిపి) పదవి కాలం ఈనెల 24తో ముగియనుంది. గత ఎన్నికలల్లో నాటి ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల సమయంలో స్వర్గయెర్రబోతుల వెంకటరెడ్డికి ఇచ్చిన హామీ మేరకు ఉమ్మడి కర్నూలు జిల్లా పరిషత్ చైర్మన్ పదవి ఇచ్చేందు మాట ఇచ్చారు. అయితే స్వర్గీయ వెంకటరెడ్డి బనగానపల్లె టికెట్లును ఆశించారు.అయితే దానిని నాడు కాటసానిరామిరెడ్డికి ఇస్తు ఎర్రబోతుల జిల్లా పరిషత్ చైర్మన్ పదవి ఇస్తానని మాట చెప్పారు.అందుకు అనుగుణంగనే ఉమ్మడి జిల్లాలో అన్ని జెడ్ పిటిసి స్థానాలు మొత్తంఏకగ్రీవాలు చేశారు. అయితే విదివక్రీకరించి ఎర్రబోతులను కరోనా రక్కసి తీసుకుని వెల్లింది. దీనితో ఎన్నికల నిమావళి ప్రకారము మల్లి జెడ్‌పి సి ఎన్నికలు జరుగాలి. అలాంటి సమయంలో సంజామల జెడ్‌పిటిసి సభ్యులు మల్కిరెడ్డి వెంటకసుబ్బారెడ్డిని తాత్కిలికంగ చైర్మన్ చేశారు అనంతరము జరిగిన ఎన్నికల్లో ఎర్రబోతుల పాపిరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నిక కావడము జరిగింది. దీనితో తండ్రికి ఇచ్చిన మా ప్రకారము ఎర్రబోతుల కుమారుడు పాపిరెడ్డిని నాటి ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి చైర్మన్ కుర్చిలో కూర్చోబెట్టారు. ఈ పదవి ఈ నెల 24తో ముగియనుంది. నాటితో వైసిపి హయాంలో గెలిచిన జెడ్‌పిటిసి, యంపిపిలు,యంపిటిసి సభ్యులపదవీ కాలము కూడా ముగుస్తుంది, అందుకే ప్రభుత్వం మున్సపల్ పోరుఅనంతరము మండల పరిషత్ ,సర్పంచుల ఎన్నికలు నిర్వహించనుంది,.

## క్రీడలతో విద్యార్థులకు గుర్తింపుతో పాటు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు

**: మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్**





**కర్నూలు సీటీ,సెప్టెంబర్ 6 ప్రభాతవార్త :** విభిన్న రకాల క్రీడలలో విద్యార్థులు రాణిస్తే వారికి గుర్తింపుతో పాటు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కూడా మెండుగా ఉంటాయని రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ అన్నారు. ఈరోజు స్థానిక పెద్దపాడు రోడ్డు నందు ఉన్న పుష్పరాజ్ ఫంక్షన్ హాల్ నందు 13వ జాతీయ స్థాయి కరాటే ఛాంపియన్షిప్ 2026 పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వం కూడా వస్తుంది అన్నారు. కరాటే క్రీడ ఏకగ్రతతో పాటు వ్యక్తిగత రక్షణకు ఎంతగానో దోహదం చేస్తుందని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరూ చిన్నప్పటినుంచే ఏదో ఒక క్రీడలో సాధన చేస్తే వారికి మంచి క్రమశిక్షణతో పాటు, విద్య ఉద్యోగ అవకాశలలో కూడా ఎంతగానో దోహదం చేస్తాయని టీజీ వెంకటేష్ అన్నారు. జాతీయస్థాయి కరాటే పోటీలు కర్నూల్లో జరగడం ఇక్కడి వారికి అందరికీ ఎంతో గర్వకారణం అన్నారు. ఇటువంటి క్రీడలు నిర్వహించడానికి ఎంతో ఓర్పు శ్రమతో పాటు ఎన్నో వ్యయ ప్రయాసలకు కూడా ఉంటాయని టీజీ తెలిపారు. ఈ పోటీల నిర్వహణతో కర్నూలుకు జాతీయ, అంతర్జాతీయ గుర్తింపు లభిస్తుందని ఆయన తెలిపారు. జాతీయస్థాయి కరాటే పోటీల కార్యక్రమం నిర్వాకుడు జగదీష్ కుమార్ మాట్లాడుతూ దేశంలో ఉన్న 16 రాష్ట్రాల నుంచి 1500 మంది క్రీడాకారులు ఈ పోటీలలో పాల్గొంటున్నారని అన్నారు. దాదాపు 250 మంది రెఫరీల సమక్షంలో ఈ పోటీలు నిర్వహిస్తున్నట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డి వెంకటేశ్వర్ రెడ్డి, డాక్టర్ మిల్టన్ శాస్త్రి, కొండూరు రిన్సి కీర్తన్, హరికిషన్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చౌడేశ్వరి అమ్మవారి ఆలయ అభివృద్ధికి రూ.50,000 విరాళం



**బనగానపల్లె, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త :** మండలంలోని నందవరం గ్రామంలో కొలువుదీరిన శ్రీ చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానం అభివృద్ధికి భక్తులు విరాళం అందజేశారు. కడప జిల్లా రాజుపాలెం మండలం చిన్నశెట్టిపల్లె గ్రామానికి చెందిన గోపిరెడ్డి వెంకట సుబ్బారెడ్డి, ఆయన ధర్మపత్ని లక్ష్మీదేవి, కుటుంబ సభ్యులు కలిసి ఆలయ అభివృద్ధి కోసం రూ.50,116 విరాళాన్ని అందజేశారు. ఆదివారం ఆలయ డెవలప్‌మెంట్ కమిటీ చైర్మన్ పి.వి. కుమార్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ పి.వి. నాగార్జున రెడ్డి సమక్షంలో ఈ విరాళాన్ని ఆలయ అర్చకులకు అందజేశారు. ఈ సందర్భంగా దాతలను ఆలయ మర్యాదలతో సత్కరించి, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దాతలకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ అభివృద్ధికి విరాళం అందించిన దాతలకు ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు కృతజ్ఞతలు తెలిపారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

**- పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి**



**గడివేముల, సెప్టెంబరు 06, ప్రభాతవార్త;** సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరమని పాణ్యం నంద్యాల జిల్లా ఇన్‌చార్జి, ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఎమ్మెల్యే చేతులమీదుగా మండలంలోని మజారా గ్రామమైన ఆళ్లగడ్డ గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు ఈశ్వర్‌రెడ్డి చెక్కు కాటేపోగు దేవసహాయం కుమారుడు నాగేశ్వరరావుకు అందించారు. అలాగే తిరుపాడు గ్రామానికి చెందిన నగిరి శ్రీనివాస్‌యాదవ్‌కు సీఎంఆర్ఎఫ్ ద్వారా వచ్చిన చెక్కును నామినీ భార్య నగిరి శకుంతలకు ఎమ్మెల్యే అందించారు. ఈ కార్యక్రమంలో తిరుపాడు టీడీపీ నాయకుడు, ఐటీడీపీ మండల అధ్యక్షులు బివిఎన్ రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి మాట్లాడుతూ హృద్రోగ సమస్యలతో బాధపడేవారు, ఆసుపత్రుల్లో చికిత్సలు చేయించుకున్న వారు సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు. పేదవారికి కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు.

## నూనెపల్లెలో ఫ్యాన్‌కు.. ఊడిన రెక్కలు

**: 500మంది వైసిపి శ్రేణులు సైకిల్‌పై స్వారీ**
**: ఫ్యాన్ ఉక్క పోత తట్టుకోలేకనే సైకిల్ ఎక్కాం**



**నంద్యాల, సెప్టెంబరు 6,ప్రభాతవార్తప్రతినిధి :** నంద్యాల నియోజక వర్గంలోని నూనెపల్లె వైసిపి పార్టి మున్సపల్ ఎన్నికల వేళ బారీగా గండి పడింది. మాజీ కౌన్సిల్ సభ్యులు కుమారు 500మంది కార్యకర్తలతో ఫ్యాన్ ఉక్క పోత తట్టుకోలేక సైకిల్‌పై ఎక్కారు. పూర్తి వివరాలలోకి వెళ్లితే నంద్యాల నియోజక వర్గంలోని నూనెపల్లె గ్రామంలో మాజీ కౌన్సులర్ జూగిటి బాలపక్కారయ్య గౌడ్ (తిక్కన్న) సార్థ్యము అంధ్రప్రదేశ్ న్యాయ ముస్లింమైనార్టి సంక్షేమ శాఖ మంత్రి యన్‌యండి ఫరూక్ అద్వర్యంలో వైసిపి తీర్థము పుచ్చుకున్నారుమున్సపాల్టి ఎన్నికల వేళ నూనెపల్లె వైసిపి బారీ ఎదురుదెబ్బతిగిలింది.తిక్కన్నతో పాటు అతని సోదరులు కుమారు మరియు పెద్ద సంఖ్యలో 500 మంది అనుచరులతో కలిపి తెలుగు దేశం పార్టిలో చేరారు.మంత్రి ఫరూక్ వారికిపసుపు కండువ పార్టిలోకి చేర్చుకున్నారు. చేరికలు కార్యక్రమానికి నూనెపల్లె జిలెబి సెంటరు నుండి మంచినీళ్ల బావి మీదుగా మారుతి నగరు వరకు టిడిపి శ్రేణులు నాయకులు కార్యకర్తలతో కలిసి బారీ ర్యాలీ నిర్వహించారు. బానా సంచా పేళ్లలు నినాదాలనడుగమ ర్యాలీ అద్యంతం కోలాహాంలంగా సాగింది. అనంతరము నూనెపల్లె మారుతి నగరు ప్రాంగణములో నిర్వహించిన బహిర్గ సభలో మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలకు అకర్షితులై ఇతర పార్టిల నుండి బారీగా చేరికలు జరుగుతున్నాయిన తెలిపారు. ప్రజా సంక్షేమమే ద్యేయంగా కూటమి ప్రభుత్వ పని చేస్తుందనిపార్టి కోసం కష్టపడే త్రపి క్యాకర్తకూ తగిన



గురినంతపు న్యాయం జరుగుతాయని అయనస్పష్టం చేశారు. టిడిప చేరిన జాగటి బాలపక్కయ్య గౌడ్ మాట్లాడుతూ ముఖ్యంగా వైసిపి పార్టిలో ఫ్యాన్ ఉక్క పోతకు తట్టుకోలూక అలాగే చంద్రబాబు నాయుడు నాయకత్వములో మంత్రి ఫరూర్ సహకారముతో ప్రాంతీయ అబివృద్ధికి పూర్తి శక్తివంచన లేకుండా కీసి చేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో టిడిపి నంద్యాల జిల్లా పార్టి ప్రదాన కార్యదర్శి యన్‌యండి ఫిరోజ్ తాతిరెడ్డి తులశిరెడ్డి,మాజీ కౌన్సిల్ సభ్యులు శివశంకరు యాదవ్, శ్రీదేవి, మిద్దె వుశేని, బబాబుల్ల మనీస్‌రెడ్డి చాబోలు ఇలియాజ్ గుద్దెటి వెంకటేశ్వర్లు, సాయిరాం, రాయల్, జేపి,బ్యాంకు తిమ్మయ్య రమణయ్యగౌడ్, దస్తగిరి, మరియు స్థానిక టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## యాగంటి ఉమామహేశ్వర స్వామిని దర్శించుకున్న.. మంత్రి కుమార్తె దంపతులు



**బనగానపల్లె, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త :** మండలంలోని ఎర్రమల కొండల్లో కొలువుదీరిన ప్రసిద్ధ యాగంటి శ్రీ ఉమామహేశ్వర స్వామివారిని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బి.సి. జనార్దన్ రెడ్డి కుమార్తె శ్రీమతి మనోరమ, ఆమె భర్త శ్రీ రమణారెడ్డి ఆదివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ అర్చకులు వారికి స్వామివారి తీర్థప్రసాదాలతో పాటు శేషవస్త్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బండి మోళీశ్వర రెడ్డి, ఈఓ పాండురంగారెడ్డి, అర్చకులు మహేష్ శర్మ, సత్యనారాయణ శర్మ, రాఘవేంద్ర శర్మ, దేవేంద్ర శర్మ, లోకనాథ్ శర్మ, ప్రవీణ్ శర్మ, ఆలయ సిబ్బంది రమేష్ బాబు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పేరుకే ఎన్టీఆర్ కాలనీ.. సమస్యలకు నిలయంగా మారిన కాలనీ

**: 42 ఏళ్లుగా ఎన్టీఆర్ కాలనీకి కష్టాలే.. పాలకులు, అధికారుల నిర్లక్ష్యమే.**
**: సౌకర్యాల కోసం ప్రజల ఎదురుచూపు**





**ఎమ్మిగనూరు టౌన్,సెప్టెంబర్ 6,ప్రభాతవార్త:** పేదలు, బడుగు బలహీన వర్గాల ప్రజలకు సొంత గూడు కల్పించాలనే ఉద్దేశంతో స్వర్గీయ నందమూరి తారక రామారావు హయాంలో ఏర్పాటైన ఎన్టీఆర్ కాలనీ నేడు సమస్యలకు నిలయంగా మారింది. కాలనీ ఏర్పడి 42 సంవత్సరాలు గడుస్తున్నా కనీస మౌలిక వసతులు పూర్తిస్థాయిలో అందక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సీపీఎం పట్టణ నాయకులు బి. రాముడు, కే. కృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు.ఆదివారం సీపీఎం ఆధ్వర్యంలో ఎన్టీఆర్ కాలనీలో ఇంటింటి సర్వే నిర్వహించి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాలనీ ప్రజలు తమ సమస్యలను నాయకుల దృష్టికి తీసుకొచ్చారు. ముఖ్యంగా డ్రైనేజీ వ్యవస్థ అధ్వానంగా ఉండటంతో మురుగునీరు ఇళ్ల ముందు, కొన్ని సందర్భాల్లో ఇళ్లలోకి చేరుతున్నదని, దీంతో దోమలు, పాముల బెడద తీవ్రంగా ఉందని వాపోయారు. 9వ వార్డు, ఇంటి నంబర్ 107812 ప్రాంతంలో డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉందని, మున్సిపల్ కమిషనర్ ఇప్పటికే రెండుసార్లు కాలనీకి వచ్చి సమస్యను పరిశీలించినప్పటికీ ఇప్పటివరకు శాశ్వత పరిష్కారం చూపలేదని స్థానికులు తెలిపారు. మురుగునీరు నిల్వ ఉండటంతో ప్రజలు అనారోగ్య భయంతో జీవిస్తున్నారని పేర్కొన్నారు. అదేవిధంగా 9వ వార్డు, ఇంటి నంబర్ 805 వద్ద ఉన్న ఉర్దూ పాఠశాల ఆవరణ ముళ్లకంపలతో నిండిపోయిందని, పాఠశాల చుట్టూ పాములు సంచరిస్తుండటంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. పాఠశాల ఆవరణను వెంటనే శుభ్రం చేయాలని కోరారు. ప్రజలకు, విద్యార్థులకు ఉపయోగపడేలా ఉన్న బీసీ హాస్టల్ భవనాన్ని పునరుద్ధరించాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. బీసీ హాస్టల్, ఉర్దూ పాఠశాల అభివృద్ధికి జిల్లా కలెక్టర్ ప్రత్యేక నిధులు మంజూరు చేసి, స్థానిక ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.ఎన్టీఆర్ కాలనీని మోడల్ కాలనీగా అభివృద్ధి చేస్తామని పాలకులు పలుమార్లు హామీలు ఇచ్చినా ఇప్పటివరకు ఆ హామీలు కార్యరూపం దాల్చలేదని సీపీఎం నాయకులు విమర్శించారు. కాలనీలో సరైన రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి సౌకర్యం, వీధిలైట్లు లేక ప్రజలు నిత్యం అవస్థలు పడుతున్నారని తెలిపారు. ప్రభుత్వ తాగునీటి కొళాయి మరమ్మతులకు నోచుకోకపోవడంతో నీరు రావడం లేదని, వెంటనే దానిని బాగు చేసి ప్రజలకు తాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. వీధిలైటు మరమ్మతు చేయకపోవడంతో చీకట్లో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రభుత్వ స్ట్రీట్ లైట్ ఏర్పాటు విషయంలో రూ.3,500 వసూలు చేయడం అన్యాయమని సీపీఎం నాయకులు ఆరోపించారు.కాలనీలో నివసిస్తున్న ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించడంలో అధికారులు, పాలకులు విఫలమయ్యారని విమర్శించారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు, జిల్లా యంత్రాంగం స్పందించి ఎన్టీఆర్ కాలనీలోని డ్రైనేజీ, రోడ్లు, తాగునీరు, వీధిలైట్లు తదితర సమస్యలను తక్షణమే పరిష్కరించి, కాలనీని మోడల్ కాలనీగా అభివృద్ధి చేయాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు శిక్షావలి, నారాయణ, లక్ష్మన్న, రంగన్న, వెంకటేశులు, లతీఫ్, వినోద్ తదితరులతో పాటు కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## విద్యార్థినినీ అభినందించిన మాజీ ఎమ్మెల్యే కాటసాని



**కరూ ్నలు అర్బన్, సెప్టెంబర్ 6, ప్రభాతవార్తః** కర్నూలు మండలం కొంగనపాడు గ్రామానికి చెందిన బి మల్లికార్జున రాధిక దంపతుల కుమార్తె బి సాయి శివాని ఎంబీబీఎస్ ఉచిత సీటు సాధించడం పట్ల వైఎస్సార్‌సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా సాయి శివాని ఆయన శాలువతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కాటసాని మాట్లాడుతూ సాయి శివాని విద్యలో మరిని ్న శిఖరాలను అధిరోహించి భవిష్యత్తులో నిరుపేదలకు మెరుగైన వైద్యసేవలు అందించే గొప్పవైద్యురాలుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో వైఎసా ్సర్‌సీపీ పార్టీ సంయుక్త కార్యదర్శి అక్కిమి హనుమంతురెడ్డి, శ్రీనాథ్‌రెడ్డి, 28వ వార్డు మాజీ కార్పొరేట్ ఇప్పల నారాయణరెడ్డి, గ్రామ నాయకులు కేశవరెడ్డి, వెంకటేశ్వర్లు, తెలుగు యల్లా కృష్ణ, బోయ తిమ్మన్న, షేక్ మాసం బాష, నాగయ్య, తెలుగు బజారి, శ్రీనిధిష్ పాల్గొన్నారు.

## గణపతి నిమజ్జనానికి నీళ్లు లేవనడం దారుణం

**-వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షులు ఎస్వీ మోహన్‌రెడ్డి**



**కర్నూలు అర్బన్, సెప్టెంబర్ 6ః ప్రభాతవార్తః** కర్నూలులో జరిగే గణేష్ నిమజ్జనానికి నీళ్లు లేవని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఆహారశుద్ధిశాఖ మంత్రి టీజీ భరత్ పేర్కొనడంపై వైఎసా ్సర్‌సీపీ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. నిమజ్జనం అనేది ప్రజల అధ్యాత్మిక విశ్వాసాలు, సాంప్రదాయాలకు సంబంధించిన అంశమని అటువంటి పండుగకు నీళ్ల ఇవ్వలేమనడం ప్రభుత్వ బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని విమర్శించారు. కేవలం 1 టిఎంసి నీటిని కేటాయిస్తే నగరంలో గణపతి నిమజ్జనానికి అవసరమైన నీరు సమకూరుతుందని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి నిమజ్జనానికి అవసరమైన నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కర్నూలు ప్రజల భక్తిభావాలతో అటలాడకూడదని హెచ్చరిస్తు నీరు విడుదల చేయకపోతే వైఎసా ్సర్‌సీపీ తరుపున ఎంతటి పోరాటినికైనా సిద్ధమని ఎస్వీమోహన్‌రెడ్డి తెలిపారు.

## పాత పద్దతులకు స్వస్తిచెప్పండి లేక పోతే,,?

**కోవెలకుంట్ల, సెప్టెంబరు 6,ప్రభాతవార్త :** సమాజములోమీరు పాత పద్ధతులకు స్వస్తి పలికి ప్రశాంతముగా జీవిస్తే సరి లేక పోతే మేము మా లాఠీకి పని చెప్పాల్సి వస్తుందని యస్ఐ మల్లికార్జునరెడ్డి హెచ్చరించారు.రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలోఉంచుకుని జిల్లా యస్‌పి ,డియస్‌పి సిఐ హనమంతు నాయక్ అదేశాల మేరకు స్టేషన్ పరిదిలో ఉన్న రౌడా షీటర్లకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈసందర్బంగా అయన మాట్లాడుతూ మీరు పాతవాటికి స్వస్తి పలికి సమాజములో గౌరవంగ జీవిస్తే మీపై ఉన్న రైడీ షీటరు విషయంపై అలోచిస్తామని లేదు మేము ఎప్పటిలాగే ఉంటామని అంటే మీ పని మేము చేస్తామని సున్నితంగ హెచ్చరించారు.



## ప్రశాంత వాతావరణంలో పండగలు జరుపుకోవాలి ఇస్వి ఎస్సై మహేష్ కుమార్



**ఆదోని రూరల్, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త :** రాబోయే వినాయక చవితి పండుగను దృష్టిలో ఉంచుకొని ఇస్వీ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామస్తులంతా కూడా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఇస్వీ ఎస్ఐ మహేష్ కుమార్ తెలిపారు. ఆదివారం పోలీస్ స్టేషన్లో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు స్థానిక డిఎస్పి వెంకట రమణ,మరియు తాలూకా సీఐ నల్లప్ప ఆధ్వర్యంలో మహేష్ కుమార్ పీస్ కమిట్ ఏర్పాటు చేసే గ్రామస్తులకు చట్టంపై అవగాహన కల్పించారు. ఎవరైనా వినాయక విగ్రహ ఏర్పాటు చేయదలచిన వారు ఆన్లైన్లో నమోదు చేసుకొని, కచ్చితంగా పోలీస్ పర్మిషన్ తీసుకోవాలని పేర్కొన్నారు. మండపాలు ఏర్పాటు చేసినప్పుడు నుండి నిమజ్జనం వరకు ఎలాంటి ఇబ్బంది లేకుండా మండప నిర్వాహకులు చూసుకోవాలని తెలిపారు. గొడవలకు ఎవరైనా పాల్పడితే అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బసాపురంలో అవగాహన ఆదోని మండల పరిధిలోని 104 బసాపురం గ్రామంలో వినాయక చవితి పురస్కరించుకొని గ్రామస్తులతో ఎస్సై మహేష్ కుమార్ అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రతి ఒక్కరు కూడా గ్రామాలలో అన్నదమ్ములుగా కలిసిమెలిసి ఉండాలని సూచించారు.